వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 27 అక్టోబర్ 2025 16 పేజీలు



# ఆసరా ఏది..!

**కాంగ్రెస్ పాలనలో అభయహస్తం.. కొత్త పింఛన్‌ల కోసం నిరీక్షణ.. నమ్మించి నిండా ముంచుడేనా ?**



పరకాల ప్రభాతవార్త : గతంలో 60 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులకు, తదితర అర్హులకు పింఛన్ సదుపాయం అప్పటి పాలకులు కల్పించారు. అది ప్రస్తుతకాలం నాటికి కొనసాగుతూ వస్తోంది. అలాంటి పాలనా కాలంలో పాలకులు మారినప్పుడల్లా కొత్త పథకాలకు రూపకల్పన కూడా జరుగుతూ వస్తోంది.

2లో

## నేరాల అదుపునకు
# ముందు-చూపు



**మేడారంలో నేరాల కట్టడికి పోలీసులు ముందడుగు.. నార్లాపూర్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్ ఫింగర్ ప్రింట్ డివైస్ సహాయంతో అనుమానితుల వివరాలు సేకరణ.. భక్తుల రక్షణే ప్రథమ కర్తవ్యమన్నా సీఐ పి.దయాకర్.. నేరాల అదుపే లక్ష్యమన్నా సిసిఎస్ సీఐ బండారి.కుమార్**

2లో

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : భక్తులకు కొంగు బంగారమైన మేడారం సమ్మక్క సారలమ్మ మహా కుంభమేళా జాతరకి కోటిన్నరకి పైగా భక్తులు దర్శించుకుంటారు.అత్యంత రద్దీగా ఉండే ఆ సందర్భంలో జేబు దొంగలు మేడారం పరిసర ప్రాంతాలలో ముందస్తుగానే పాగా వేస్తున్నారనే సమాచారంతో పోలీస్ నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి.ఈ క్రమంలో మేడారం పరిసర ప్రాంతాలలో ఇతర ప్రాంతాల పై పోలీస్ డేగ కన్ను వేసింది.గడచిన రెండు రోజులుగా వలస వచ్చి పరిసర ప్రాంతమైన నార్లాపూర్ లో రెండు రోజుల క్రితం ఏర్పాటైన గుడిసెలలో తిష్ట వేస్తున్న అపరిచితులపై పసర సీఐ దయాకర్ ఆధ్వర్యంలో సిసిఎస్ సీఐ కుమార్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, పసర ఎస్సై కమలాకర్, ఎస్సైలు మధుకర్, సతీష్ ఆంజనేయులు, ఎర్రయ్య కార్డన్ సెర్చ్ చేశారు.

## చిన్నతప్పిదం..
# పెను ప్రమాదాలకు దారి..

**బయటపడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ అరాచకాలు**
**అనుమతులు లేకపోయినా దర్జాగా రోడ్లపై తిరుగుతున్న వైనం**
**పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**
**ప్రయాణికుల ప్రాణాలు గాల్లో దీపాలేనా**
**ప్రమాదాలు జరగకముందే జాగ్రత్త పడండి**




2లో

ఎన్నో ఆశలు... ఎన్నో కోరికలు... తమ బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులను కలుసుకోవడానికి వెళ్తున్నామని ఉత్సాహం... అదేవిధంగా తమ వర్క్ సంబంధించిన పనులు ఏ విధంగా చేసుకోవాలో సకాలంలో చేరుకోవాలని ఎన్నో ఆలోచనలతో ప్రయాణిస్తున్న వారి ప్రాణాలు గాల్లో దీపాలేనా అంటూ ఇటీవల జరిగిన బస్సు ప్రమాద సంఘటనను ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆర్టీసీ బస్సులు సౌకర్యవంతంగా ఉండవేమో అనుకొని ప్రైవేట్ ట్రావెల్స్ లో అయితే అన్ని రకాలుగా తమకు అనుకూలంగా ఉంటుందని ఒక లగ్జరీ ఫీల్ వస్తుందని వేల రూపాయలతో టికెట్లు బుక్ చేసుకుని బస్సు ఎక్కితే గమ్యస్థానాలు చేరేంతవరకు తమ ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి

ములుగు బ్యూరో ప్రభాత వార్త

## పెద్ద ఆసుపత్రి ఘటనపై
# మంత్రి సిరియస్

**వరుస సంఘటనలపై ఆరా.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లు.. సిబ్బందిపై చర్యలకు ఆదేశం.. సూపరింటెండెంట్‌పై వేటుకు సిద్ధం..!**




వరంగల్ సిటి, ప్రభాతవార్త : ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న పెద్ద ఆసుపత్రిలో శనివారం జరిగిన ఘటన పై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సీరియస్‌గా తీసుకున్నారు. డాక్టర్లు, సిబ్బంది లేకుండా ఇద్దరు పసిపిల్లల తల్లి తండ్రులు పిల్లలకు ఒకే ఆక్సిజన్ సిలిండర్ అమర్చుకొని పరిక్షల కోసం వెళ్ళిన సంఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ వేటుకు సిద్దమైనట్లు సమాచారం. అలాగే నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లు, సిబ్బందిపై కఠిన చర్యలకు మంత్రి ఆదేశించారు.



# ఎంజీఎం ఆస్పత్రి వైద్యుల నిరక్ష్యం క్షమించరానిది

పేద ప్రజలకు అందుబాటులో ఎంజిఎం హాస్పత్రి
రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు మంచిది కాదు
ఎంజిఎంలో కనీస సౌకర్యాలు తక్షణమే కల్పించాలి
బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ సిటీ ప్రభాతవార్త : ఎంజీఎం ఆస్పత్రిలో చోటు చేసుకుంటున్న వరుస ఘటనలపై ఆదివారం భారతీయ జనతా పార్టీ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని అత్యవసర విభాగం పిల్లల వార్డు, పలు విభాగాలను సందర్శించి, వైద్య సేవలపై డ్యూటీ డాక్టర్స్‌ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

2లో

# నేరాల అదుపునకు ముందుచూపు

**మేడారంలో నేరాల కట్టడికి పోలీసులు ముందడుగు**

**నార్లాపూర్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్**

**ఫింగర్ ప్రింట్ డివైస్ సహాయంతో అనుమానితుల వివరాలు సేకరణ**

**భక్తుల రక్షణే ప్రథమ కర్తవ్యమన్నా సీఐ పి.దయాకర్**

**నేరాల అదుపే లక్ష్యమన్నా సిసిఎస్ సీఐ బండారి.కుమార్**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** భక్తులకు కొంగు బంగారమైన మేడారం సమ్మక్క సారలమ్మ మహా కుంభమేళా జాతరకి కోటిన్నరకి పైగా భక్తులు దర్శించుకుంటారు.అత్యంత రద్దీగా ఉండే ఆ సందర్భంలో జేబు దొంగలు మేడారం పరిసర ప్రాంతాలలో ముందస్తుగానే పాగా వేస్తున్నారనే సమాచారంతో పోలీస్ నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి.ఈ క్రమంలో మేడారం పరిసర ప్రాంతాలలో ఇతర ప్రాంతాల పై పోలీస్ డేగ కన్ను వేసింది.గడచిన రెండు రోజులుగా వలస వచ్చి పరిసర ప్రాంతమైన నార్లాపూర్ లో రెండు రోజుల క్రితం ఏర్పాటైన గుడిసెలలో తిష్ట వేస్తున్న అపరిచితులపై పసర సీఐ పి. దయాకర్ ఆధ్వర్యంలో సిసిఎస్ సీఐ బండారి. కుమార్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,పసర ఎస్సై కమలాకర్, ఎస్సైలు మధుకర్, సతీష్ ఆంజనేయులు,ఎర్రయ్య కార్డన్ సెర్చ్ చేశారు.

**కార్డన్ సెర్చ్ అంటే..**

తెలుగులో "రక్షణ వలయం చేసి శోధించడం" లేదా "వలయీకరణ శోధన" అని అర్థం. ఇది ఒక ప్రాంతాన్ని చుట్టుముట్టి,అనుమానితులు లేదా అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి పోలీసులు లేదా సైన్యం చేసే ఒక నిర్దిష్ట రకమైన తనిఖీ.ఈ పద్ధతిలో ఒక ప్రాంతం చుట్టూ ఒక వలయాన్ని ఏర్పాటు చేసి,ఆ తర్వాత ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా శోధిస్తారు.ఆ వలయంలోని ప్రాంతాలు, భవనాలు అనుమానితులను , చట్టవిరుద్ధమైన వస్తువుల కోసం, నేరస్థులను పట్టుకోవడానికి చట్టవిరుద్ధమైన వస్తువులను కనుగొనడానికి పోలీసులు ఒక ప్రాంతాన్ని చుట్టుముట్టి శోధించడం వంటి వాటిని కార్డన్ సెర్చ్ అంటారు.

**అనుమానితుల పై నేరచరిత్ర ఉందా అని ఆరా..**

మేడారం మహా జాతర 100 రోజుల ముంగిట ఉంది. ఈ క్రమంలో మూడు నెలల ముందే మేడారం పరిసర ప్రాంతాలలో జేబు దొంగలు పాగా



వేశారని పోలీస్ నిఘాలో తెలుస్తుంది.ఈ క్రమంలో పరిసర ప్రాంతంలో గుడిసెలు వేసుకొని ఉండడం నేరాలకు పాల్పడే అవకాశం లేకపోలేదు. అమాయక ప్రజలకు జాతకాలు చెప్తామని డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నారని సమాచారంతో పోలీసులు అందరిని తనిఖీ చేపట్టినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో అనుమాని తులుగా ఉన్న వ్యక్తులను ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలు తీసుకొని, వారిపై ఏమైనా నేర చరిత్ర ఉన్నదా అని ఆరా తీసినట్లు సమాచారం. వీరందరూ కూడా వేముల వాడ, సిరిసిల్ల అరండల్ కాలనీ ప్రాంతాలకు చెందినవారని పోలీసు వర్గాలు తెలిపాయి.మేడారం,మేడారం పరిసర ప్రాంతాలలో నేరాల నివారణ కోసం ముందు జాగ్రత్త చర్యలుగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్డన్ సెర్చ్ లో పసర సీఐ పి. దయాకర్ ఆధ్వర్యంలో సిసిఎస్ సీఐ బండారి.కుమార్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,పసర ఎస్సై కమలా కర్, ఎస్సైలు మధుకర్, సతీష్ ఆంజనేయులు, ఎర్రయ్య, సిసిఎస్ పోలీసు లు, పస్రా, తాడ్వాయి సివిల్ సిబ్బంది,తాడ్వాయి టీజీఎస్పి,పస్రా టీజీఎస్పి సిబ్బంది మొత్తం 80 మంది వరకు కార్డన్ సెర్చ్ లో పాల్గొన్నారు.

**భక్తులు అధైర్య పడొద్దు అండగా పోలీసులు ఉన్నాం**

మేడారం పరిసర ప్రాంతంలో ఎలాంటి గుడిసెలు వేయొద్దు. భక్తులకు మేడారంలో రూమ్‌లు అందుబాటులో వున్నాయి.మేడారం పరిసర ప్రాంతం మొత్తం పోలీస్ చక్ర వలయంలో వుంది.అక్రమంగా గుడిసలు వేస్తే తొలగిస్తాం. అనుమానితులు ఆచూకీ తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. జాతర కు వచ్చే భక్తులకు అండగా ఉండడమే పోలీస్ లక్ష్యం.

**ములుగు జిల్లా క్రైమ్ బ్రాంచ్ సిఐ బండారి కుమార్**

# బిఆర్ఎస్ హయాంలో ఆసరా...!

**కాంగ్రెస్ పాలనలో అభయహస్తం.. కొత్త పింఛన్‌ల కోసం నిరీక్షణ**

**నమ్మించి నిండా ముంచుడేనా ?**

**పరకాల ప్రభాతవార్త :** గతంలో 60 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులకు, తదితర అర్హులకు పింఛన్ సదుపాయం అప్పటి పాలకులు కల్పించారు. అది ప్రస్తుతకాలం నాటికి కొనసాగుతూ వస్తోంది. అలాంటి పాలనా కాలంలో పాలకులు మారినప్పుడల్లా కొత్త పథకాలకు రూపకల్పన కూడా జరుగుతూ వస్తోంది. అలాంటిది బిఆర్ఎస్ పాలనలో రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 60 ఏళ్ల వయస్సు పరిమితిని తగ్గించి 57 సంవత్సరాలకే పింఛన్ అని దరఖాస్తులు చేసుకోవాలని ప్రగల్భాల ప్రకటన చేసింది. దాంతో అర్హులైన 57 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు సమర్పణకు పూనుకోగా ఒక్కొక్కరు మూడు సెట్లు దరఖాస్తులని నిబంధన ఖర్చును వెనుకాడకుండా మూడు సెట్లతో దరఖాస్తులు సమర్పించారు. తీసుకోవడం వరకే మాత్రమే తంతు ముగిసింది. ఆ తర్వాత ఎన్నికల్లో ఉనికిని కోల్పోయిందని పరకాల ప్రాంత వాసులు విమర్శిస్తున్నారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికి అభయహస్తం పథకం కింద వృద్ధులకు, ఇతరులకు పింఛన్ లు మంజూరు చేస్తామని ప్రజాపాలనలో దరఖస్తులు సేకరించింది వారిలో ఎక్కువశాతం బాధితులు నిరుద్యోగులే ఉండడం గమనార్హం. రెండేళ్ళు కావస్తున్న కొత్త పింఛన్ ల ఊసే లేకుండా పోయింది.



అర్హులైన నిరుపేదలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆసరా పింఛన్‌లు అందక పోవడంతో నిరుద్యోగ ఉద్యోగులైన వృద్ధులు, యువత దానిని సహించలేకపోయారు. సరైన సమాధానంతో బదులు ఇచ్చారని నాడు అందరూ అనుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ప్రచార కార్యక్రమం లో నిరుద్యోగ భృతి, వృద్ధాప్య పింఛన్. పింఛన్ లు కూడా అందిస్తామని హామీల వర్షంతో అర్హులందరూ తడిసి ముద్దయ్యారు. తడిసిన ఒళ్ళుతో వెళ్లి ఏకపక్షంగా ఓట్లు గుద్దేశారు. ఒడ్డు దాటే దాకా ఓడ మల్లన్న ఒడ్డు దాటాకా బోడ మల్లన్నా అన్నచందంగా కొత్త పింఛన్ దారుల పరిస్థితి నెలకొందని పలువురు రాజకీయ విజ్ఞులు అభిప్రాయాలు వ్యక్తం చేయడం గమనార్హం. పింఛన్ కోసం మరో ప్రభుత్వ పాలన దాకా నిరీక్షి ంచాల్సిందేనా? అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నతప్పిదం..

# పెను ప్రమాదాలకు దారి..

**బయటపడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ అరాచకాలు**

**అనుమతులు లేకపోయినా దర్జాగా రోడ్లపై తిరుగుతున్న వైనం**

**పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**

**ప్రయాణికుల ప్రాణాలు గాల్లో దీపాలేనా**

**ప్రమాదాలు జరగకముందే జాగ్రత్త పడండి**

**ములుగు బ్యూరో ప్రభాత వార్త :** ఎన్నో ఆశలు... ఎన్నో కోరికలు... తమ బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులను కలుసుకోవడానికి వెళ్తున్నామని ఉత్సాహం... అదేవిధంగా తమ వర్కు సంబంధించిన పనులు ఏ విధంగా చేసుకోవాలో సకాలంలో చేరుకోవాలని ఎన్నో ఆలోచనలతో ప్రయాణిస్తున్న వారి ప్రాణాలు గాల్లో దీపాలేనా అంటూ ఇటీవల జరిగిన బస్సు ప్రమాద సంఘటన ను ప్రజలు చర్చించుకుంటున్నారు ఆర్టీసీ బస్సులు సౌకర్యవంతంగా ఉండవేమో అనుకొని ప్రైవేట్ ట్రావెల్స్ లో అయితే అన్ని రకాలుగా తమకు అనుకూలంగా ఉంటుందని ఒక లగ్జరీ ఫీల్ వస్తుందని వేల రూపాయలతో టికెట్లు బుక్ చేసుకుని బస్సు ఎక్కితే గమ్యస్థానాలు చేరేంతవరకు తమ ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థి తులు నెలకొన్నాయి అని స్థానికులు వాపోతున్నారు బస్సులకు సంబంధించి ఫిట్నెస్ లేకపోయినా పాత బస్సులకు పైపై మెరుగులు దిద్ది కొత్త వాటిలా తయారు చేసి సిటింగ్ కోసం పర్మిషన్ తీసుకొని వాటిని స్లిపర్ గా మార్చి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ పై సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలంటూ జిల్లా వాసులు కోరుకుంటున్నారు.

**చిన్నతప్పిదం పెను ప్రమాదానికి దారి...**

ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు బస్సులకు సంబంధించి ఫిట్నెస్ సరిగా లేకపోయినా అధికారులకు ఎంతో కొంత ముట్ట చెప్తే చాలు తమకు ఎలాంటి ఢోకా ఉండదని భావించి చిన్న తప్పిదం చేస్తున్నారు. అధికారుల సైతం తమకి ఏమి పట్టదు అన్నట్లు లంచాలకు అలవాటు పడి అన్ని అర్హతలు ఉన్నాయా.. లేదా.. అని పరిశీలించకుండానే ప్రైవేట్ ట్రావెల్ బస్సులకు అనుమతులు ఇచ్చేస్తుండడంతో వారు చేసిన తప్పిదాలు ఇప్పుడు పెను ప్రమాదాలకు దారితీస్తోంది. ప్రైవేట్ ట్రావెల్ బస్సులు రెండువేల కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత కచ్చితంగా సర్వీస్ చేయించాల్సి ఉంటుంది అయితే ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఇవేమీ చేయించకుండానే రోడ్లపై తిప్పేస్తున్నారు

**పట్టించుకోని అధికారులు...**

ప్రైవేట్ ట్రావెల్ బస్సులు రాష్ట్ర రాజధానితో పాటు ఇతర రాష్ట్రాలకు ప్రయాణికులను తీసుకెళ్తున్నారు అయితే సంబంధిత అధికారులు ఈ ప్రైవేట్ ట్రావెల్ బస్సులను ఒకసారైనా తనిఖీ చేసి ఉంటారా... అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆంధ్రకు చెందిన కొన్ని ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఒకే నెంబర్ ప్లేట్ తో రెండు తెలుగు రాష్ట్రాల్లో దర్జాగా సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది ప్రైవేట్ ట్రావెల్ బస్సుల యజమానులు సిటింగ్ బస్సు కోసం రిజిస్ట్రేషన్ చేయించుకుని వాటిని స్లిప్పర్ గా మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. సంబంధిత అధికారులు కు సదరు నిర్వాహకులు నెలనెలా ముడుపులు ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వేరే ప్రాంతాల్లో బస్సులకు సంబంధించి అల్ట్రేషన్ తో పాటు ఫిట్నెస్ చేయించుకుని ఇక్కడ దర్జాగా తిప్పేస్తున్నట్లు తెలుస్తోంది.

**ప్రమాదాలు జరగకముందే జాగ్రత్త పడండి**

ఇటీవల కర్నూల్ లో జరిగిన బస్సు ప్రమాద సంఘటన గురించి తెలిసిన వారంతా ప్రైవేట్ ట్రావెల్ బస్సు లెక్కాలంటే భయాందోళన చెందుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలను భయాందోళనకు గురిచేసిన ఈ సంఘటన మరల పునరావృతం కాకుండా ఉండేందుకు సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా అప్రమత్తం కావాలంటూ ప్రజలు ప్రయాణికులు వేడుకుంటున్నారు. కనీస నీయమ నిబంధనలు పాటిస్తున్నారా లేదా వారికి లైసెన్ సు డ్రైవింగ్ చేసే అర్హత ఉందా లేదా ప్రైవేట్ ట్రావెల్ బస్సులో పాటిస్తున్నారా లేదా అని కచ్చితంగా పరిశీలించిన తర్వాతనే అవి రోడ్ల పైన తిరిగి అనుమతులు ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పెద్ద ఆసుపత్రి ఘటనపై మంత్రి సిరియస్

**వరుస సంఘటనలపై ఆరా.. నిరక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లు..**

**సిబ్బందిపై చర్యలకు ఆదేశం.. సూపరింటెండెంట్‌పై వేటుకు సిద్ధం..!**

**వరంగల్ సిటి, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న పెద్ద ఆసుపత్రిలో శనివారం జరిగిన ఘటన పై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సీరియస్‌గా తీసుకున్నారు. డాక్టర్లు, సిబ్బంది లేకుండా ఇద్దరు పసిపిల్లల తల్లి తండ్రులు పిల్లలకు ఒకే ఆక్సిజన్ సిలిండర్ అమర్చుకొని పరిక్షల కోసం వెళ్ళిన సంఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ వేటుకు సిద్ధమైనట్లు సమాచారం. అలాగే నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లు, సిబ్బందిపై కఠిన చర్యలకు మంత్రి ఆదేశించారు. పేదలకు పెద్ద దిక్కుగా ఉన్న ఆసుపత్రిని గాడిన పెట్టేందుకు అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని హెల్త్ సెక్రటరీకి సూచించారు.ప్రతి వారం ఎంజీఎం పై సమీక్ష చేసి తనకు నివేదిక సమర్పించాలని డీఎంఈ కి ఆదేశాలు జారీ చేశారు. ఎంజిఎంలో గతంలో జరిగిన సంఘటనలు, ఎంజీఎంలో కొన్ని ఏండ్లుగా ఒకేచోట పాతుకుపోయిన ఉద్యోగుల వివరాలు సేకరించి, వారి పనితీరుపై నివేదిక సమర్పించాలని సూచించారు.

## ఎంజీఎం ఆస్పత్రి వైద్యుల నిరక్ష్యం క్షమించరానిది

**పేద ప్రజలకు అందుబాటులో ఎంజిఎం హాస్పత్రి**

**రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు మంచిది కాదు**

**ఎంజిఎంలో కనీస సౌకర్యాలు తక్షణమే కల్పించాలి**

**బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**వరంగల్ సిటీ ప్రభాతవార్త :** ఎంజీఎం ఆస్పత్రిలో చోటు చేసుకుంటున్న వరుస ఘటనలపై ఆదివారం భారతీయ జనతా పార్టీ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని అత్యవసర విభాగం పిల్లల వార్డు, పలు విభాగాలను సందర్శించి, వైద్య సేవలపై డ్యూటీ డాక్టర్స్‌ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గంట రవి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా వైద్యం పైన శ్రద్ధ లేదు. సీఎం నుండి మంత్రుల వరకు కాంట్రాక్టులో కమిషన్ల పంచాయతీలు తప్ప ప్రజారోగ్యం పైన ధ్యాస లేదు. ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కుగా ఉన్న ఎంజిఎం పరిస్థితి ఇలా ఉంటే ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తారు. హాస్పిటల్ లో సూపరిండెంట్, ఆర్ఎంలు, డ్యూటీ డాక్టర్లు, హెచ్వోడీలు అందరూ నిరక్ష్యం వహిస్తున్నారు. వీరిపై కనీసం సమీక్ష చేసే పరిస్థితిలో ప్రభుత్వం యంత్రాంగం జిల్లా అధికారులు లేరు. పేదల ప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన ఎంజీఎం హాస్పిటల్ తన ప్రాణాలను రక్షించమని వేడుకునే దీనస్థితికి చేరుకుంది. ఒక్క సిలిండర్ ఇద్దరికి ఉపయోగించడం ఇక్కడ ఘటనలు చుస్తే పేషెంట్స్‌ని ఎలుకలు కొరకడం, పేషెంట్స్ కి ఒక బ్లడ్ గ్రూప్‌కు బదులు మరో బ్లడ్ గ్రూప్ ఎక్కించడం హెయమైన చర్య అన్నారు. ఇక్కడ ఎవరు ఉద్యోగాలు చేయడం లేదు హైదరాబాదులో మల్టీ సూపర్ స్పెషాలిటీ ప్రైవేట్ హాస్పటల్లో విధుల్లో డాక్టర్లు ఉంటున్నా రు. ఎంజీఎం హాస్పిటల్ లో నిత్యం పర్యవేక్షణ ఉండాలని లేకుంటే బీజేపీ చర్యలు తీదుకుంటుందని హెచ్చరించారు.



## విరాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ దానం పై అవగాహన ర్యాలీ..

ప్రభాతవార్త సుబేదారి ..:

అవయవ దానం పై అవగాహన కల్పించేందుకు వీరట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 29వ తేదీ (బుధవారం) ఉదయం 11 గంటలకు అవయవ దానం ర్యాలీ నిర్వహించబడనుంది. ఈ ర్యాలీ వాగ్దేవి డిగ్రీ !! పీజీ కాలేజ్ నుండి ప్రారంభమై పబ్లిక్ గార్డెన్, హన్మకొండ వరకు కొనసాగుతుంది. ఫౌండేషన్ ప్రతినిధులు యష్ వీరగోని మాట్లాడుతూ !!"ప్రతి వ్యక్తి అవయవ దానం చేస్తే, ఎనిమిది మంది జీవితాలు రక్షి చవచ్చు. ప్రేమ, ఆశ, జీవితాన్ని పంచుకుందాం. మనం మరొకరికి రెండో అవకాశం ఇవ్వగలం" అని తెలిపారు. ర్యాలీ లో భాగంగా "అవయవం దానం చేసి హీరోగా మిగిలిపో" అనే నినాదంతో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. సంప్రదించండి: విరాట్ ఫౌండేషన్ఫోన్: 91000 11770జీవితాన్ని పంచండి – అవయవాలు దానం చేయండి!దాత అవండి, ప్రాణాలను రక్షి చండి!

## మన్ కి బాత్ దేశ ప్రజలకు ప్రేరణిస్తుంది బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు

పాలకుర్తి తిరుపతిపరకాల అక్టోబర్ 26 (ప్రభాత వార్త)

భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ దేశ ప్రజలకు ప్రేరణిస్తుందని బీజేపీ పరకాల పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి తెలిపారు. ఆదివారం దూరదర్శన్ లో 127వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు తిరుపతి వీక్షి చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం దేశ ప్రజలకు ప్రేరణనిచ్చే అనేక అంశాలను



స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి పాత్ర ఎంత ముఖ్యమో ఉద్బాటిస్తుందని అని తెలియజేశారు. ప్రధాని ప్రస్తావించిన 'జీఎస్టీ పొదుపు పండుగ', 'వోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాలు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే ప్రజా ఉద్యమాలుగా మారాయన్నారు. ఈ ఆలోచన దేశీయ వ్యాపారాలకు కొత్త శక్తిని అందిస్తోందని, ఛత్తీస్‌గఢ్‌లోని 'గార్బేజ్ కేఫ్' వంటి వినూత్న పథకా లను మనం కూడా మన నగరాల్లో ప్రోత్సహించాలని అన్నారు. 'ఆపరేషన్ సింధూరం' ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో శాంతి, అభివృద్ధి వాతావరణం నెలకొన్నదని ప్రధాని పేర్కొనడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ప్రధాని ప్రతి 'మన్ కీ బాత్' దేశ ప్రజల్లో జాతీయతా భావం, సేవా స్ఫూర్తి, పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తోంది. ఆయన ఆలోచనలు సమాజంలో సానుకూల మార్పుకు దారి చూపుతున్నాయని తెలిపారు. ప్రజలు ఆయన చెప్పిన 'స్వదేశీ', 'ఐక్యత', 'సేవ' అనే మూడు సూత్రాలను మన జీవన విధానంలో భాగం చేసుకోవాలన్నారు.

## అంగన్వాడీ సూపర్వైజర్ బుర్ర వైష్ణవి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన బుర్ర భూమయ్య లక్ష్మీ దంపతుల కూతురు వైష్ణవికి టీఎస్పీఎస్సీ ద్వారా అంగన్వాడి సూపర్వైజర్ గా మంత్రివర్యులు సీతక్క చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రం తీసుకోవడం జరిగింది. వైష్ణవి తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ వైష్ణవిని ఫుడ్ సైన్స్ డిగ్రీ తో పాటుగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ కూడా చదివించారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉద్యోగం సాధించిన వైష్ణవి. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, బంధుమిత్రులు స్నేహితులు వైష్ణవి అభినందనలు తెలియజేశారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పోచంపల్లి, ఖాదర్ గూడెం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఏఎంసీ ఛైర్మన్ ఒడెలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ ఛైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మార్కెట్ వైస్ ఛైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, చలిగంటి సంపత్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, సురేష్, సహదేవ్, ఒడెలు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంబర్ ప్యాకెట్లు పట్టివేత

ఐనవోలు, ప్రభాతవార్త

మండల పరిధి పున్నేలు గ్రా మంలోని పలు కిరాణా దుకా ణాల్లో ఆదివారం పోలీసులు దాడులు చేసి రూ.7,525 వి లువ గల నిషేధిత



అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకు న్నారు. ఐనవోలు ఎస్సై పస్క శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు అదే గ్రామంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టగా కొర్ర పల్లి శ్రీకాంత్ అనే వ్యక్తి వద్ద 43 అంబర్ ప్యాకెట్లు లభ్యం కాగా స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిందితుడిపై కేసు న మోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పని ఎస్సై హెచ్చ రించారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్స్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ఓరుగల్లు ఘన కళా వైభవం కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని


### సమాజంలో మార్పు తేగల శక్తి కవులు, కళాకారులకు ఉంది

అక్టోబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఆదివారం కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన 'ఓరుగల్లు ఘన కళా వైభవం' కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దాదాపు 100కు పైగా పాటలు, ఐదు గంటల పాటు సాగిన గానామృత యజ్ఞంలో కళాకారులు సమాజ హితాన్ని కోరుతూ



స్ఫూర్తిదాయకంగా ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో పాట ఉద్యమానికి ఊపునిచ్చిన ఘనత పాటకే చెందిందని పేర్కొన్నారు. కవులు, కళాకారులు సమాజంలో మార్పు తేగల శక్తి కలవారని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తక్కువ కాలంలోనే కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించి కవులకు, కళాకారులకు అంకితం చేశామని తెలిపారు. అదేవిధంగా, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని కళాకారులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, కళాకారులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి రద్దుకలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆడిటోరియంలో నిర్వహించే నేడు(సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే ఆడిటోరి యంలో మద్యం దుకాణాల టెండర్ కు సంబంధించిన డ్రా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ సూచించారు.




## ఆటకు వెళ్లి అనంత లోకాలకు..

### వాగులో పడి విద్యార్థి మృతి.

### పాఠశాలలో పరీక్ష రాసి బయటికి వచ్చిన విద్యార్థి.

### విద్యార్థి బయటకు వెళ్లిన విషయం గుర్తించని ఉపాధ్యాయులు.

### పాఠశాలకు వెళ్లిన విద్యార్థి పాఠశాలలో ఉన్నాడా.. లేదా.. కనిపెట్టని తల్లిదండ్రులు.

### ఇద్దరి నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి.

ప్రభాత వార్త వాజేడు

ఆడుకోవడం కోసం వెళ్లి అనంత లోకాలకు వెళ్లిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన బొల్లె భీమేష్, కస్తూరి దంపతుల కుమారుడు బొల్లె జశ్వంత్(13) సంవత్సరాలు అనే



బాలుడు పేరూరు ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. శనివారం పాఠశాలకు వెళ్లి పరీక్ష రాసి మధ్యాహ్నం సమయంలో పేరూరు సమీపంలో గల భోగిరాల మడుగు అనే వాగులో స్నానం కోసం ఇద్దరు మిత్రులతో కలిసి వెళ్ళాడు. వాగులో ఆడుకుంటూ స్నానం చేస్తున్న సమయంలో వాగులో గల్లంతై నీటలో మునిగి పోయాడు. ఈ సమాచారం. తెలుసుకున్న తల్లి తండ్రి అక్కడికి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టగా ఆదివారం ఉదయం ఆచూకీ లభ్యమయింది. సంఘటన స్థలానికి పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ వెళ్లి సంఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు. వాగులో గల్లంతై మృతి చెందిన బాలుడి మృతదేహాన్ని ఆదివారం పోస్టుమార్టం



నిమిత్తం ఏటూరునాగారం ఆసుపత్రికి తరలించారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యంనిండు ప్రాణాలను బలి తీసుకుందని తల్లి తండ్రి వాపోతున్నారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థి ఎటు వెళ్తున్నాడో పట్టించుకోకుండా తూతు మంత్రంగా పరీక్షలు నిర్వహించి వదిలివేయడం వెనక ఉపాధ్యాయుల నిర్లక్ష్యం ఉందని అంటున్నారు. తల్లిదండ్రులు కూడా పాఠశాలకు వెళ్లిన పిల్లలు పాఠశాలలో ఉన్నారా లేక ఎటైనా తిరుగుతున్నారా అని పట్టించుకోకుండా ఉండడం కూడా నిండు ప్రాణం పోవడానికి దారి తీసినట్లు తెలుస్తోంది.

JAYAMUKHI INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES
Autonomous & Accredited by NAAC with Grade "A"
(Approved by AICTE, New Delhi; Affiliated to JNTUH, Hyderabad)
Narsampet, Warangal, TG-506332

M. TECH SPOT ADMISSION NOTIFICATION

Specializations: Computer Science and Engineering
Embedded Systems

Applications are invited from the candidates, those who are not taken admission anywhere and qualified/not qualified in TG PGECET-2025 for the left-over seats for the academic year 2025-26 on 01-11-2025 at 11:30am at our college campus.

Eligible candidates should attend with all original certificates and prescribed fee. The seats of those students, who have taken admission and not reported will stand cancelled. Such seats will be filled in the institutional Spot Admissions. Admissions will be made as per the guidelines given by the Convener, TG PGECET-2025.

Date: 27-10-2025
Contact: 8897971169, 9398077432
Website: www.jits.in
Secretary & Correspondent

# కాటారం వార్త

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్**

**కొనసాగుతున్న యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకాలు..**

**-అంకుషాపూర్ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎండి.ఖభీర్ ఖాన్**



**కాటారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలల్లో యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక వలె పని చేసి విజయదుందుబి మోగించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈమేరకు కాటారం మండలంలోని గ్రామాలలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి బలోపేతం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంకుషాపూర్ గ్రామ కమిటీని నియమించినట్లు తెలిపారు.

-అధ్యక్షునిగా ఎండి.ఖభీర్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా చల్ల సాయి కృష్ణ, ఉపాధ్యక్షులుగా బొల్లి శ్రీనివాస్, దుర్గం సంతోష్, కార్యదర్శిగా ఇనుగాల ప్రశాంత్, కోశాధికారిగా కంపే దేవేందర్, అధికార ప్రతినిధిగా పక్కల సురేష్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా బొల్లి శశికుమార్‌లను నియమిస్తున్నట్లు మహేష్ గౌడ్ ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కర్క ఉమాశంకర్, మెత్కు మహేష్, గోగు సమ్మయ్య, దుర్గం చిన్నక్క, బొల్లి భాస్కర్, యూత్ నాయకులు గట్టు రాజేందర్, ఇమ్రాన్, రంజిత్, రహీం ఖాన్, ఇబ్రహీం ఖాన్, సులేమాన్ బేగ్, సీనియర్ నాయకులు ముజాహిద్, జాడి సమ్మయ్య, హైదర్ బేగ్, జబ్బార్, బొల్లి రాజయ్య, లింగయ్య, కోడటి బానయ్య, జాగిరి రాజబాబు, మేడిపల్లి కిరణ్, సుందిళ్ల ప్రభుదాస్, ఉప్పల తిరుమల్, సంతోషం దేవేందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**-కాటారం ఏఎంసీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య**

**-మహముత్తారం కస్తూరిబా ఆకస్మిక తనిఖీ**

**మహముత్తారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కాటారం ఏఎంసీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య అన్నారు. ఆదివారం మహముత్తారం మండలకేంద్రంలోని కస్తూరిభా బాలికల గాంధీ విద్యాలయంను కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య ఆకస్మీక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యాలు, నాణ్యమైన భోజనం విషయాల పట్ల అలసత్వం వహించరాదని అన్నారు. పాఠశాలలో వండిన ఆహర పదార్థాల నాణ్యతను పరిశీలించి రుచి చూశారు. వారివెంట పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు ఉన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం

**-గంజాయి నిర్మూలనపై యువతకి అవగాహన సదస్సు**

**-పెగడపల్లిలో 2కే రన్ విజయవంతం**

**మహముత్తారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

జాతీయ యోగ మాస్టర్ వావిలాల కిష్టయ్య ఆధ్వర్యంలో 2కె రన్ పోటీని ఆదివారం నిర్వహించారు. మహముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో ప్లాస్టిక్ వాడకము వల్ల జరిగే అనర్థాలపై, చెడు అలవాట్లపై యువతకు అవగాహనా కల్పించారు. 2కె రన్‌ను జాతీయ యోగ మాస్టార్ వావిలాల కిష్టయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకు పెగడపల్లి ఆశ్రమ పాఠశాల వద్ద 2కె రన్‌ను కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాటోత్ రాజారాం ప్రారంభించారు. ముఖ్య అతిధిగా మహాముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ వంశీ రాజ్ హజరై మాట్లాడారు. ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్దాలను తెలియ జేశారు. యువత మద్యపానం, దూమపానం వల్ల చెడు వ్యసనాలకి లోనై తమ బంగారు జీవితాలని నాశనం చేసుకుంటున్నారని వివరించారు. అలాగే 2కె రన్‌లో మొదటి బహుమతి రాహుల్‌కి, ద్వితీయ బహుమతి పుల్యాల నాగరాజుకి, తృతీయ బహుమతి గుమ్మడి కార్తీక్‌కి బహుమతులను అందజేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించిన జాతీయ యోగ మాస్టర్ వావిలాల కిష్టయ్యకి 2కె రన్నింగ్‌కి వచ్చిన వారంత శాలువాతో సన్మానం చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రామగిరి రాజయ్య, లచ్చిరాం నాయక్, నాబార్డ్ వీర్రాన, టీచర్ మల్లన్న, జాటోత్ శ్రీరామ్ నాయక్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మహాముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు, కారోబర్ రాజు, వావిల్ల రవి, బి.అరుణ్, జి. అరున్, సంజీవ్, శ్రీనివాస్, అశోక్, రాకేష్, గుగులోత్ జెపాల్, బోర్లగూడెం వంశీ పాల్గొన్నారు.



## ప్రజలు ఎవరు అటవీ ప్రాంతంలోకి వెళ్లరాదు..

**-కాటారం అటవీ శాఖ రేంజ్ అధికారిణీ జాడి స్వాతి**

**మహముత్తారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**




ప్రజలెవరు కూడా అటవీ ప్రాంతంలోకి వెళ్లరాదని కాటారం అటవీ శాఖ రేంజ్ అధికారిణీ జాడి స్వాతి, సెక్షన్ అధికారిణీ ఈ.అర్చన, బీట్ అధికారి కె.సంజీవ్‌లు తెలిపారు. కాటారం రేంజ్ పరిధిలోని మహాముత్తారం మండలంలోని జీలపల్లి, లింగాపూర్, ప్రతాపగిరి అటవీ ప్రాంతంలో చిరుతపులి తిరుగుతుందని కావున ప్రజలు, పశువుల, మేకల కాపారులు అడవి లోపలికి వెళ్లరాదని హెచ్చరిక బోర్డును జారీ చేశారు. వ్యవసాయ భూముల వద్ద పోలాల చుట్టూ కరెంట్ తీగలు పెట్టవద్దని సూచించారు. ఎవరైనా ఏ విధముగా నైనా పులికి హనీ తలపెట్టాలని ప్రయత్నిస్తే చట్టరీత్యా కఠిన శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. అనుకోని సమయంలో ఎవరికైనా పులి ఎదురైతే పులి కల్లలోకి నేరుగా చూడవద్దని, వెనక్కి తిరుగవద్దని, వెనక్కి వెనక్కి నడవాలని, పరుగెత్తవద్దని, పెద్ద పెద్ద శబ్దం చేయాలని సూచించారు. ఎవరికైనా పులి గురించి సమాచారం తెలిస్తే సంబంధిత అటవీ అధికారులను వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

## నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**మహముత్తారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య-తిరుమల కూతురు(హసిక శ్రీ) నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదింపజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జడ్పీటీసీ లింగమళ్ల శారద-దుర్గయ్య, సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, మండల కాంగ్రెస్ ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు, సీనియర్ నాయకులు బుర్రి నరసయ్య, చిట్టూరి అశోక్, పుట్టల మల్లయ్య, మారగోని బాపు( టైలర్), లింగమళ్ల దుర్గయ్య(సహారా), యువజన కాంగ్రెస్ నాయకులు కలవచర్ల రజాకర్, గుండాల మహేందర్, జోడ విజేందర్, లింగమల్ల మల్లేష్, టీపీసీసీ సోషల్ మీడియా మహాముత్తారం మండల కో-ఆర్డినేటర్ పుట్టల వెంకటేష్ పాల్గొన్నారు.

## కురుమలు ఐకమత్యం గా ఉండాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కురుమ సంఘం జిల్లా కన్వీనర్ కోరే సుధాకర్ ఆధ్వర్యంలో కురుమ సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా నవంబర్ 16 ఆదివారం రోజున జిల్లా కురుమ సంఘం నూతన కమిటి ఎన్నిక జరుపాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా హాజరైన కురుమ మేధావుల సంఘం రాష్ట్ర నాయకులు కంచు ప్రభాకర్ గారు మాట్లాడుతూ... కురుమలు వారి పిల్లలను విద్యావంతులుగా చేయాలని పిలుపు నిచ్చారు. విద్య వాంతులుగా అవుతే మిగతా వాటాలు అవంతటా అవే వస్తాయని అన్నారు. కులం ఐకమత్యం ఉంటే రాజకీయ పార్టీ లు పిలిచి మరి స్థానికసంస్థ ఎన్నికల్లో టికెట్స్ ఇస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కురుమ లు ఏకం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లోకురుమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చీర అశోక్, కురుమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు కోరే రాజ్ కుమార్, దూడల మల్లన్న దేవాలయం మాజీ చేర్మన్ బెల్లం బాలరాజ్, రేషన్ షాప్ డీలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతారాజు రమేష్, కురుమ నర్సంపేట డివిజన్ కురుమ సంఘం కోశాధికారి అల్లి రవి, బీసీ జేఏసీ భూపాలపల్లి జిల్లా చేర్మెన్ పైడిపెల్లి రమేష్ , ఒగ్గు బిర్ల కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కంబాల రాజయ్య, బీసీ జేఏసీ భూపాలపల్లి జిల్లా కో కన్వీనర్ అమృత అశోక్, కె.వై.సి.యస్ భూపాలపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు నీల రమేష్, కురుమ సంఘం భూపాలపల్లి జిల్లా కన్వీనర్ దయ్యాల కిరణ్, జిల్లా నాయకులు ఇండ్ల రవి, కోరే రాజబాబు, రేగొండ మండల అధ్యక్షులు కోరే రాజ్ కుమార్, భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు కోరే కుమారస్వామి,పట్టణ ఉపాధ్యక్షులు కోరే రాంబాబు, మధిర కొమురయ్య, కంకల మధు, భూపాలపల్లి పట్టణ కోశాధికారి కంచు రాజేందర్, రేగొండ మండల కోశాధికారి రాస ప్రశాంత్, పట్టణ కమిటి సభ్యులు దొడ్డి వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు సాయిల్ల అశోక్, ముదిగిరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ మన్ కీ బాత్‌ను వీక్షించిన బిజెపి శ్రేణులు

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్26,ప్రభాతవార్త:



భారత ప్రధాని నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి నేతలు ఆదివారం వీక్షించారు. మన్‌కీ బాత్‌లో ఆదివాసి వీరుడు కొమురంభీం నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన తీరును వివరించారు. అంతేగాకుండా ఇటీవల కాలంలో ప్రభుత్వం తగ్గించిన జిఎస్టి ఫలితంగా మధ్య తరగతి ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో వివరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న రన్ ఫర్ యూనిటి కార్యక్రమం దేశవ్యాప్తంగా యువత, ప్రజలు పెద్దఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కచ్వాల్ శ్యామ్ సుందర్ శర్మ, రామచందర్‌రావు, సతీష్, పురుషోత్తం లోయ, సందీప్, హేమలోయ, పార్వతి కచ్వాల్, శివరతన్ కాలంత్రిలు మన్‌కీబాత్‌ను వీక్షించారు.

## ఖాళీ స్థలాల్లో చెత్తను తొలగించాలి

**-మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాల్లో చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తెలిపారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఇళ్ల మధ్యలో ఖాళీ స్థలాలు ఉండడంతో చెత్త చెదారం పెరిగి దోమలు విపరీతంగా పెరగడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. గతంలో నోటీసులు అందజేయగా కొంతమంది శుభ్రం చేసుకోగా మరికొంతమంది చేసుకోలేదని తక్షణమే తమ ఖాళీ స్థలాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. లేనియెడల మున్సిపాలిటి వారు అట్టి స్థలాల్లో శుభ్రం చేసి మున్సిపాలిటి స్థలంగా బోర్డు పెడుతామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, శానిటరి ఇన్‌స్పెక్టర్లు కరుణాకర్, రాజేష్, వార్డు ఆఫిసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్26,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం వారు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చిన 55ఏళ్ల వయసు గల గుర్తుతెలియని మగ వ్యక్తి మృతిచెందారని, మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ అజ్మీరా కౌశిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లైతే 8712657933నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

## కార్మికుల అవసరాలకు వినియోగించాలి

భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



కమ్యూనిటీ హాలును కార్మికుల అవసరాలకు కొనసాగించాలని ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్యక్షులు బి మధుకర్ రెడ్డి డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలోని పైలెట్ కాలనీ కమ్యూనిటీ హాల్ను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం గత కొన్ని సంవత్సరాల క్రితం కార్మిక కుటుంబాలు శుభ కార్యాలను నిర్వహించడం కోసం పైలెట్ కాలనీలో కమ్యూనిటీ హాల్ను నిర్మించడం జరిగిందన్నారు. కొద్ది రోజుల పాటు కార్మికులు వివాహాది శుభకార్యాలకు వినియోగించుకోవడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో పోలీస్ శాఖకు అట్టి కమ్యూనిటీ హాల్ను కేటాయించడం జరిగిందన్నారు. దీంతో కొన్ని సంవత్సరాల పాటు సింగరేణి కార్మిక కుటుంబాలు అసౌకర్యానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి అదే కమ్యూనిటీ హాల్ ను ప్రభుత్వ కార్యాలయానికి కేటాయించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తమకు తెలిసిందన్నారు. సింగరేణి కార్మిక కుటుంబాల కోసం నిర్మాణం చేసిన కమ్యూనిటీ హాలను వారి అవసరాల కోసం వినియోగించాలని లేనిపక్షంలో ఐఎన్టియూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని మధుకర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ నాయకులు పి రాజేందర్, జోగ బుచ్చయ్య, నాయకులు హుస్సేన్, బొడ్డు అశోక్, వేణుగోపాల్ యాదవ్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ప్లాట్ల అమ్మకంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బూటకపు తీర్మానాలు

**-ఎమ్మెల్సీ అవినీతిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలి**

**-పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షు కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

2021లో ఉపాధ్యాయ సంఘ సొసైటీ ఓపెన్ ప్లాట్ల అమ్మకంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి బూటకపు తీర్మానాలు చేసి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జాలి మహేందర్ రెడ్డి, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కమలాకర రావు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రావు సంతకాలను ఫోర్జరీ చేశారని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షు కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్ ఆరోపించారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. బాధ్యతాయుత పదవిలో ఉండి నీచ పనులు చేయడం సభ్య సమాజానికి అవమానకరమన్నారు. ఇలాంటి అవినీతిపరులకు చట్టసభల్లో కొనసాగే అర్హతలేదన్నారు. సంఘ నాయకుల అక్రమాలను ఎండగడుతున్న వారిని క్రమశిక్షణ చర్యల పేరుతో విచ్చలవిడిగా తొలగిస్తూ, అక్రమ నియామకాలతో సంఘ నియమావళిని తుంగలో తొక్కుతున్నారని దుయ్యబట్టారు. 2019నుండి సంఘ బైలా, నూతన మేనేజిమెంట్ కమిటీ అప్రూవల్ కాలేదని, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనధికార వ్యక్తులుగానే పరిగణించబడతారని స్పష్టం చేశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అసమర్థత, అవగాహన లోపం, తీవ్ర నిర్లక్ష్యం వలన సంఘ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం రద్దయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమాలపై కమిషనర్ అండ్ ఐజి, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకి, జిఏడికి ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. జిల్లా సబ్ రిజిస్ట్రార్‌ను మోసం చేసి పిఆర్‌టియు టిఎస్ హౌసింగ్ బోర్డ్ సొసైటీకి చెందిన ఓపెన్ ప్లాట్లను అక్రమంగా బయట వ్యక్తులకు విక్రయించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఒంటెద్దు పోకడలతో వెళుతూ సంఘానికి నష్టం జరిగేతే, పోరాటాన్ని తీవ్ర తరం చేసి త్వరలోనే పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర సంఘం అన్ని జిల్లా శాఖలకు ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర సంఘాన్ని స్వాధీనం చేసుకుటామని సురేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బొంతల సతీష్, బాబు, వంతడుపుల రఘు, సత్యనారాయణ, కుంట రామన్న, మోగురం సుధాకర్, శ్రీధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమౌళి, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఆడెపు రవి, నాగరాజు, కిష్టయ్య, మల్లేష్, రామన్న, ఓదెలు, సతీష్ కుమార్, అరుణ్, కేశవ్, కృష్ణ, రవి, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

## నవంబర్ 2 నుంచి గోదావరి మహా హారతి కార్యక్రమాలు

**-గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకట రమణ**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రతీ ఏటా కార్తీక మాసంలో గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే గోదావరి మహా హారతి కార్యక్రమాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నవంబర్ 2 నుంచి ప్రారంభమవుతాయని సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 2న మంథనిలో, 6న అంతర్గాంలో, 9న ధర్మ పురిలో, 12న గోదావరిఖనిలో గోదావరి మహా హారతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ కార్యక్రమాలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బిసి చైర్మన్ పదవిని ఇతరులకు కట్టబెట్టడం అన్యాయం

**-దాసరి ఉషను పదవి నుంచి తప్పించాలి**

**-బిసి సంఘాలకు రాజీనామా చేసిన శ్రీమాన్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

20 ఏళ్లుగా బిసి ఉద్యమాల్లో పాల్గొని, బహుజనులను ఐక్యం చేసే పనిలో నిమగ్నమై ఉన్న తనను సంప్రదించకుండా బిసి జెఏసి జిల్లా చైర్మన్ పదవిని ఇతరులకు కట్టబెట్టడం అన్యాయమనిజాతీయ బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమాన్ ఆవేదన వ్యక్తం చేశారు. బిసిల ఆత్మగౌరవాన్ని బిఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టడం తనను తీవ్ర మనస్థాపానికి గురిచేసిందని పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన దాసరి ఉషను పెద్దపల్లి జిల్లా బిసి జెఏసి చైర్మన్ పదవిలో నియమించడం దారుణమన్నారు. డబ్బులతోనే బహుజన ఉద్యమాలు నడుస్తాయనే అభిప్రాయాన్ని శ్రీమాన్ ఖండిరచారు. దాసరి ఉషను వెంటనే పదవి నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్.క్రిష్ణయ్య తీరుకు నిరసనగా అన్ని బిసి పదవుల నుండి తప్పుకుంటున్నట్లు శ్రీమాన్ ప్రకటించారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి, బిసి ఉద్యమాన్ని మరింత బలంగా నిర్మిస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ అజయ్, ముక్కెర్ల రాజేషం, రాజు తదితరులున్నారు.

## ఈ నెల 31న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం మహాసభలు

**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 31న సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆర్జీ 1 ఏరియా 4వ మహాసభలు గోదావరిఖనిలో జరుగనున్నాయని సంఘం రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి తెలిపారు. గోదావరిఖని సిఐటియు శ్రామిక్ భవన్ కార్యాలయంలో సంఘం ఆర్జీ 1 కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆర్జీ 1లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల నాలుగవ మహాసభ ఈ నెల 31న గోదావరిఖనిలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనికి అన్ని సెక్షన్ల కార్మికులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కొన్ని సమస్యలు పరిష్కరించుకున్నప్పటికీ ఇంకా అనేక సమస్యలు పెండిరగ్‌లో ఉన్నాయని, దీనికి కారణం సింగరేణి యాజమాన్యం, అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నారు. కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి పెట్టబడిదారులకు, కార్పోరేట్ వ్యక్తులకు అనుకూలం చేసి కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను హరించి వేసే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, దాని గురించి ఆలోచించడం లేదని, అదేవిధంగా సింగరేణిలో లాభాల వాటా కాంట్రాక్ట్ కార్మికులకు 20వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యమించినప్పటికీ సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కయ్యి గత సంవత్సరం ఇచ్చిన 5 వేలకు తోడుగా మరో 500 రూపాయలు పెంచి చేతులు దులుపుకున్నారని అన్నారు. అవి కూడా దసరా పండుగకు ముందు ఇవ్వాల్సి ఉంటే ఇప్పటికీ ఇంకా కొన్ని సెక్షన్లకు రాకపోవడం సిగ్గుచేటని అన్నారు. భవిష్యత్తులో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి ఈ మహాసభల్లో నిర్ణయాలు చేయడం జరుగుతుందని, అందుకని ఆర్జీ 1 పరిధిలోని వివిధ సెక్షన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాలన్నారు.

## మొంథా తుఫాన్ దెబ్బకు రైతు విల విల

గోవిందరావుపేట ప్రభాతవార్త




మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో ఉన్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మొంథా తుఫాన్ దెబ్బతో శనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వరి రైతన్న విలవిల లాడుతున్నాడు. ఆదివారం మండలంలోనిపసర, చల్వాయి, గోవిందరావుపేట, మెద్దుల గూడెం,గాంధీ నగర్ లక్ష్మీపురం, నేతాజీ నగర్ తదితర గ్రామాల్లో స్వల్పకాలిక రకాలైన వరి వంగడాలను వరి కోతలు కోసిన రైతులు తమ ధాన్యాన్ని ఉదయం పూట ఆరబోస్తూ, సాయంత్రం పూట పోగుచేస్తూ అవస్థలు పడుతున్నారు. సాధారణంగా రైతులు ఒకసారి ధాన్యాన్ని ఆరబోస్తే పూర్తిగా ఆరినాక కుప్పగా చేసుకొని శుభ్రం చేసుకుంటారు. తుఫాన్ ప్రభావంతో పరిస్థితులు అంతగా అనుకూలంగా లేకపోవడంతో, ఆకాశంలో మబ్బులు వస్తుండడంతో ఎక్కడ ధాన్యం తడిసిపోతుందో, వర్షపు వరదలకు కొట్టుకుపోతుందో అన్న భయం రైతులను వెంటాడుతోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో, ప్రారంభించకపోవడంతో వర్షం పడితే కప్పడానికి టార్పాలిన్స్ లేకపోవడం లేక, రైతులు అవస్థ పడుతున్నారు. చేతి కాడికి వచ్చిన పంట నోటి దాకా రాదేమోనన్న భయం రైతులు వ్యక్తం చేస్తున్నారు. తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు ఉంటుందన్న వార్త కథనాలతో రైతులు హడలిపోతున్నారు. మరికొంత ఏరియాలో వరి కోతలు కోసేందుకు సిద్ధంగా ఉండడంతో, తుఫాన్ ప్రభావంతోఅలెర్ట్ రైతులు కోతలను నిలిపివేశారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఖరీదు చేసిన ధాన్యాన్ని కాంట వేయించి వెంటనే తరలించే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా ముందుకు పోతాం

వెంకటాపురం,ప్రభాతవార్త

మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు.మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహామూర్తి గులాబీ జెండాను ఎగరవేసారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వాడవాడనా గులాబీ జెండా ఎగిరేలా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలను,రైతులను నట్టేట మోసం చేసిందన్నారు .ప్రతి కార్యకర్త ఎంతో బాధ్యతగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహ మూర్తి, ముడుంబా శ్రీనివాస్,అధికార ప్రతినిధి దర్ర దామోదర్,ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్,యువ నాయకులు గడ్డం వివేక్,మాచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్,యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని,మాజీ వార్డు సభ్యులు కిరణ్,రాజేష్,కన్నా రెడ్డి,మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి,తదితరులు పాల్గొన్నారు.



## పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య

ప్రభాత వార్త వాజేడు



మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన తోట్ల గణేష్ (24) అనే యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మృతునికి ఆరోగ్యం బాగాలేక ఎవరితో సరిగ్గా మాట్లాడకుండా ఏ పని చేయకుండా ఇంట్లో ఉంటె వాళ్ళ తండ్రి తోట్ల ఐలయ్య మందలించగా శుక్రవారం అర్ధ రాత్రి గంటలకు గడ్డి మందు తాగగా శనివారం ఉదయం తల్లి తండ్రులు గమనించి ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. గతంలో కూడా ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు మృతుని తల్లిదండ్రులు తెలిపారు మృతుడి తండ్రి తోట్ల ఐలయ్య పిర్యాదు మేరకు పేరూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏటూరునాగారంలో నవంబర్ 03న ఐటీడీఏ ముట్టడి

### కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు

వెంకటాపురం,ప్రభాతవార్త



ఐదు దశబ్దాలుగా ఆదిమతెగలను మహమ్మారి లాగా పట్టి పిడిస్తున్న కులాలను ఎస్టీ హోదా నుండి తొలిగించాలని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది. ఆదివారం జాక్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో నీ ప్రభుత్వ విశ్రాంతి భవనం యందు ఐటీడీ ఏ ముట్టడి కి సంబంధించి కరపత్రాన్ని విడుదల చేసారు.లంబాడాల ఎస్టీ హోదాను రద్దు చేయాలనీ నవంబర్ 03 న ఏటూరునాగారం ఐటీడీ ఏ ముట్టడి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆదివాసీ జాక్ ప్రకటించింది. రాజ్యాంగ బద్ధత లేని లంబాడాలు ఎస్టీ హోదా లో కొనసాగడం కారణంగా ఆదివాసీల ఆస్తిత్వం పెను ప్రమాదం లోకి నెట్టి వేయబడుతోందని జాక్ నాయకులు ఆందోళన వ్యక్తం చేసారు. ఆధునిక సమాజానికి దూరంగా ఉండే ఆదిమ తెగలలో పట్టణ ప్రాంతాల్లో ఉంటూ వ్యాపార లక్షణాలు కలిగి, రాజకీయ సామాజిక చైతన్యం కలిగిన కులాలను కలపడం నాటి పాలకులు చేసిన చారిత్రాత్మక తప్పిదం అని వారు ఆదివాసీ జాక్ నాయకులు అయిన కొర్స నర్సింహా మూర్తి, పూనెం రాంచందర్ రావు, పూనెం సాయి, పర్శిక సతీష్ ఆరోపించారు. రాజ్యాంగ వ్యతిరేఖంగా ఎస్టీ హోదా అనుభవిస్తూ ఆదివాసులను విద్యా, ఉద్యోగాలకు దూరం చేస్తున్న లంబాడాలను తొలిగించే వరకు ఆదివాసీల పోరాటం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. నవంబర్ 3 న ఏటూరునాగారం ఐటీడీ ఏ ముట్టడి కార్యక్రమం పదివేల మంది ఆదివాసుల తో జరుగుతున్నట్లు తెలియజేసారు. వాజేడు, వెంకటాపురం, మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం మండలాల నుండి ఆదివాసీలు అసంఖ్యాకంగా పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసీలు అంత వేలాదిగా తరలి వచ్చి ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ప్రజలకు, ప్రజా స్వామిక వాదులకు, మేధావులకు, విద్యావంతులకు పిలుపునిచ్చారు. పూనెం ప్రతాప్, కుంజ మహేష్, చింత సోమరాజు, ఉండం ప్రసాద్, వాసం నారాయణ,కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తెమెట్టెల వితరణ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలంలోని సిరికొండ గ్రామంలో పాడిరైతు తడిచిన లత చంద్రయ్య కూతురు అర్చిత రఘు వివాహానికి కరీంనగర్ డెయిరీ వారు ఆదివారం పుస్తెమెట్టెలు అందజేశారు.కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమట్టెలు అందజేశామని రూట్ సూపర్ వైజర్ సతీష్ రెడ్డి తెలిపారు. సూపర్ వైజర్లు వెంకట్ రాంరెడ్డి,బాలయ్య, పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు పయ్యావుల ఎల్లం తదితరులున్నారు.




## పశువుల అక్రమ రవాణా కి అడ్డుకట్ట

### పశువుల అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్ట్

### పట్టుబడ్డ పశువులు గోశాలకు తరలింపు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



మల్లంపల్లి,నర్సంపేట క్రాస్ రోడ్ వద్ద 12 ఎద్దుల అక్రమ రవాణాకి పోలీసులు అడ్డుకట్ట వేశారు. విషయం పూర్వపరాలలోకి వెళితే ఉన్నతాధికారుల ఆదేశాల మేర ఆదివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో మల్లంపల్లి నర్సంపేట క్రాస్ రోడ్డు మీదుగా వెళుతున్న వాహనాలలో పోలీసులు విస్తృత తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో TS24T9203 నెంబర్ గల బొలెరో వాహనంలో (గూడ్స్) మొత్తం 12 ఎద్దులు బంధించి ఉన్న విషయం పోలీసులు గుర్తించారు ఈ వాహనంలో ఉన్న డ్రైవర్ ను, ఎద్దులను తరలిస్తున్న వ్యక్తి మీతో సహా మొత్తం ఇద్దరు వ్యక్తులు బొలెరో వాహనంలో ఉన్నారు. ఈ ఎద్దులను అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ పశువులను గోశాలకు తరలించడం జరిగింది. పశువులను నిర్బంధంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై వెంకటేశ్వరావు తెలిపారు.ఈ వాహన తనిఖీలలో ములుగు ఎస్ హెచ్ ఓ సిహెచ్ వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంగపేట బీసీ ఐక్యవేధిక గ్రామ కమిటీ

### అధ్యక్షుడు కోడెల నరేష్.

మంగపేట అక్టోబర్26, ప్రభాతవార్త.

మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి ఎగ్గడి అర్జున్, కల్లాల రాంబాబు , తోట తిరుపతి, గాదె శ్రీనివాస్, రావులకొలను ఉజ్వల్ చారి అధ్యక్షతన మంగపేట బీసీ ఐక్యవేధిక నూతన గ్రామ కమిటీ వేయడం జరిగింది ఈ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగపేట గ్రామ అధ్యక్షులు గా చల్లా రాంకి , ప్రధాన కార్యదర్శి గా ఎర్రావుల రమేష్, ఉపాధ్యాక్షులుగా జవంగుల రవీంద్ర,చామకూరి కృష్ణ, మానుపల్లి వేణు, కార్యదర్శులు గా పుణ్యం భాస్కర్ లిక్కి రమేష్ రావుల రామస్వామి, సహాయ కార్యదర్శులుగా దాగం శ్యామ్ చిప్ప లక్ష్మీపతి ప్రచార కార్యదర్శిగా మాదాసి సంతోష్ పానం గౌరయ్య కర్రే రాజు కోశాధికారిగా బద్ది రఘు వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొండపర్తి సారయ్య మీడియా ఇన్చార్జిగా చిప్ప నరేష్ గౌరవ అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు పల్నాటి నరసయ్య తోట రమణ గౌరవ సలహాదారులుగా తోట తిరుపతి తునికి వీరరాఘవచారి నూనె లింగయ్య రావుల శ్రీను,కోడెపాక యాదగిరి,కోమరగిరి కేశవరావు,యూత్ విభాగం గగ్గురి మహేష్, సభ్యులు గా బొల్లె శ్రీను తోగు నరసింహారావు బద్ది సంతోష్ ఎర్రగుల సమ్మయ్య బద్ది వసంత్ కుప్ప నవీన్ కోల ఉదయ్ తిప్పని శ్రావణ్ ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడెల నరేష్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో కమిటీలు వేస్తామని మంగపేట మండలం లో ఉన్నటువంటి బీసీ లు అందరూ ఈ కమిటీలకు సహకరించాలని కోరారు.





# కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం

**-మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు**

**-వేములవాడ బాల నగర్ లో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ బాలనగర్‌లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చెర్మెన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ప్రారంభించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలనీ,రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలనీ కోరారు. కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని ,రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం అని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు అండగా ఉండి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగ్గర వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లతోపాటు నాయకులు కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు, అన్నారం శ్రీనివాస్, పుల్కం రాజు, పీర్ మహమ్మద్,దాడి మల్లేశం, అంబాటి చందు, సాయిని అంజయ్య, కుతాడి రాజేశం, కొక్కుల బాలు, కొండ శేఖర్, నాగుల విష్ణు, రమేష్, గంటల ప్రకాష్, బాబున్, మరియు రైతులు పాల్గొన్నారు..

# వేములవాడలో ఏఐటీయూసీ నాలుగవ మహాసభ

## పాల్గొన్న రాష్ట్ర, జిల్లా నాయకులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐటీయూసీ 4 వ మహాసభ, వేములవాడ లోని గుమ్మి. పుల్లయ్య భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ట్టీ. యూసుఫ్ , రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి లీ. నర్సింహాన్న, దిశి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద. సుదర్శన్, తెలంగాణా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి. రాములు, ఏఐటీయూసీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పిట్టల. సమ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31 న స్థాపించిన నాటినుండి నేటి వరకు ఈ జిల్లాలో రాష్ట్ర, కేంద్ర, ఏఐటీయూసీ నాయకులు సహకారం తో ఎన్నో పోరాటాలు చేసి, కొన్ని విజయాలు, హామీలు అమలు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తు లో అన్ని రంగాల కార్మిక వర్గాలను కలుపుకొని భవిష్యత్తు పోరాటానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యవర్గ ఎన్నుకున్నారు అధ్యక్షులుగా అజ్జ. వేణు,ప్రధాన కార్యదర్శి కడారి. రాములు, ఉపాధ్యక్షులు రీ. జు. అనసూర్య, పందుల. మల్లేశం, దుంద్రపెల్లి. రవీందర్, వడ్లూరి. కేతవ్వ, గాజుల. రాధ, కోశాధికారి బచ్చుపల్లి. శంకర్, సహాయ కార్యదర్శి గా మీసం. లక్ష్మన్, గాజుల. పోశెట్టి, భూంపెల్లి. భూంరెడ్డి, అనవేణి. భూదన్న, శ్రీరామ్. నర్సయ్య, కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి**

చందుర్తి అక్టోబర్ 26 ప్రభాతవార్త:



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి, నర్సింగపూర్, ఆశీ రెడ్డిపల్లె, రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి ఏఎంసి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్లు ఇందూరి మధు, శ్రీనివాస్ నాయకులు బాణాల పుల్కం మోహన్, బాణాల రవీందర్ రెడ్డి ఏపీఎం పవన్ కుమార్, వ్యవసాయ అధికారి దుర్గరాజు రైతులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో బాధితులకు అప్పగించిన పోలీసులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



గత రెండు సంవత్సరాల క్రింద పోగొట్టుకున్న ఫోన్ ని స్వాధీనం చేసుకొని తిరిగి బాధితులకు అప్పగించినట్లు వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేసినట్లు తెలిపారు. ఆదివారం ఆ ఫోను ఆచూకీ లభించడంతో దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించినట్లు తెలిపారుఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని, తద్వారా కోల్పోయిన ఫోన్ ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు. సెకండ్ హ్యాండ్ ఫోన్లు కూడా ఆమోదం పొందిన షాప్ లలోనే అమ్మాలనీ లేకపోతే ఎక్కడపడితే అక్కడ అమ్మితే అవి సైబర్ నేరగాళ్ళ చేతులలోకి వెళ్లే అవకాశం వుంది కాబట్టి జాగ్రత్త వహించాలి అని తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మనోహర్ రెడ్డి

కోనరావుపేట రూరల్, ప్రభాత వార్త:



పల్లిమక్త గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం అలిపిరి హన్మయ్య ఇటీవల మృతి చెందగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అతని వెంట పల్లిమక్త బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జిన్న అనిల్, యూత్ అధ్యక్షులు జాగిరి కిరణ్ గౌడ్,ఉపాధ్యక్షులు నందగిరి రఘు గౌడ్, వంగాల శ్రీనివాస్, నాయకులు ఎనగంటి కిషన్,నందగిరి భూమేష్ గౌడ్, చిద్రవేణి చందు, ఎనగంటి ఆనందం,చింతకుంట అనిల్, జిన్నబాను, ఆకాష్, బన్నీ, హమీద్ తదితరులు ఉన్నారు.

# ఎయిర్ పిస్టల్ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన పులి సనిషిత

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో స్వదేశీ షూటింగ్ అకాడమీలో జరిగిన ఎయిర్ రైఫిల్ షూటింగ్ విభాగంలో వేములవాడకు చెందిన ఉపాధ్యాయులు పులి రామ్ గోపాల్ గౌడ్ సుధారాణిల కూతురు పులి సనిషిత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ షూటింగ్ అండర్ 19 బాలికల విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొదటి స్థానం పొంది గోల్డ్ మెడల్ సాధించి , రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సనిషిత మాట్లాడుతూ తన తల్లిదండ్రులు మరియు శిక్షకులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా స్థాయిలో రాణించి గోల్డ్ మెడల్ సాధించడం మరియు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని అన్నారు. రాష్ట్రస్థాయి లో కూడా ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి కి కూడా వెళ్ళి, జాతీయ స్థాయిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు మంచిపేరు తీసుకవస్తానని, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు శిక్షకుల విలువైన మెలుకువలు మరువలేనివని పేర్కొన్నారు.సనిషిత రాష్ట్ర స్థాయి ఎయిర్ పిస్టల్ షూటింగ్ కు ఎంపిక కావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు మరియు తల్లిదండ్రులు సనిషిత కు అభినందనలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

సత్తుపల్లి అక్టోబర్ 26 ప్రభాత వార్త

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన సత్తుపల్లి పట్టణ శివారు లో ఆదివారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారంసత్తుపల్లి మండలం తాళ్లమడ సమీపంలో స్కూటీ మీద వెళుతున్న మహిళ కుక్కలను తప్పించబోయి ప్రమాదానికి గురైంది. గంగారం నుంచి సత్తుపల్లి వైపు వస్తున్న మోరంపూడి స్వర్ణలత 55 సంవత్సరాలు( పోస్ట్ ఆఫీస్ రోడ్ లో నివాసం ఉంటున్నారు ) అకస్మాత్తుగా కుక్కలు అడ్డురావడంతో స్కూటీ రోడ్డు దిగి అదుపుతప్పి లారీ కిందకు దూసుకెళ్లింది వెనుక వైపు నుంచి.. లారీ బంపర్ తలిగి అక్కడికక్కడే మహిళ మృతి చెందింది. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఈ ఎం టి గొల్లమందల కృష్ణ, పైలట్ రాజుల పాటి. రాధాకృష్ణ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని వైద్య పరీక్షలు నిర్వహించారు అప్పటికేమహిళచనిపోయింది. పూర్తిగా లారీలో ఇరుక్కుపోయిన మహిళను సత్తుపల్లి 108 సిబ్బంది చాకచక్యంగా బయటకు తీశారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బంది పలువురు అభినందించారు. 108 వాహనంలో ఉన్న బోల్ట్ కట్టర్ రేంచి లు, అధునాతన టూల్స్ ఉపయోగించి లారీ కింద ఇరుక్కుపోయిన మహిళను తీసిన విధానం చూసి. 108 సర్వీస్ జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్ ని, నిరంతర పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రామ్ మేనేజర్ పాటి.శివకుమార్ ల ని పలువురు అభినందించారు.




## కాకతీయుల శిల్పకళ నైపుణ్యం అద్భుతంత్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ

*అక్టోబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:కాకతీయుల కళ నైపుణ్యానికి ప్రతి ఒక్క శిల్పం అద్దం పడుతుందని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ సతీమణి అనిత వర్మఅన్నారు . వరంగల్ లో ఉన్న పర్యాటక క్షేత్రాలను వీక్షి ంచడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ దంపతులు శనివారం హన్మకొండ, నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . వారిని ఆదివారం ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి పూల బొకే , శాలువా , మెమోంటో తో సత్కరించారు . మొదటగా త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ హన్మకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మహా రుద్రాభిషేకం రుద్రేశ్వర స్వామివారికి జరిపించి, ఆశీర్వచనం చేసి ,తీర్థ ప్రసాదాలు అందచేశారు . కాకతీయుల కళ కండాలను నిశితంగా పరిశీలించారు . అద్భుత కళ నైపుణ్యానికి నిదర్శనం వేయి స్తంభాల గుడి అని కొనియాడారు . చరిత్ర భవిష్యత్ తరాలకు ఎన్నో అంశాలను తెలియజేస్తుందని చెప్పారు. జీవకళ ఉన్న శిల్ప కళాకృతులకు మరో రూపమే వేయి స్తంభాల గుడి అని కితాబు నిచ్చారు. ఎంతో ఘన చరిత్ర గల వేయి స్తంభాల గుడి సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం భద్రకాళి భవాని మాత ఆలయాన్ని దర్శించుకున్నారు. భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శేషు ఆశీర్వచనం జరిపించారు. తదనంతరం వరంగల్ లోని ప్రసిద్ధి చెందిన ఒరుగల్లు కోటను సందర్శించారు. అక్కడ ఉన్న గైడ్ వరంగల్ కోట గురించి వివరించారు . మూడు కోటల ప్రాకారాలు వాటి చరిత్ర గురించి సవివరంగా తెలియజేసారు . ఈ కార్యక్రమంలో వరంగల్ ఎస్ఈ కె . గౌతమ్ రెడ్డి , డి .ఈ లు సాంబరెడ్డి , మల్లికార్జున్ , ఏ.డి.ఈ పి.మల్లికార్జున్ తదితరులు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*అక్టోబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ పిలుపునిచ్చారు. ప్రతినెలా చివరి ఆదివారం రోజున ఆవిష్కరించే కాంగ్రెస్ సేవాదళ్ జెండా పండుగను హనుమకొండ లో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పిటిసి, ఎంపిటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ముందుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల సోమయ్య, రాష్ట్ర సేవాదళ్ ఇన్స్పెక్టర్ పల్లపు యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు మహానామ, జిల్లెల్ల కృష్ణమూర్తి, జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, మేకల భరత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో ఎక్కడా లేని అభివృద్ధిలో స్టేషన్ఘన్పూర్ లోనే

ధర్మసాగర్ మండలాధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్



*ధర్మసాగర్ అక్టోబర్ 26 (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో ఎక్కడా లేని అభివృద్ధి కేవలం స్టేషన్ నియోజకవర్గం లోనే మాజీ ఉపముఖ్యమంత్రి ప్రస్తుత స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వల్లే సాధ్యమైందని ధర్మసాగర్ మండలాధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో 1388.57 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని కేవలం ధర్మసాగర్ మండలంలో టి ఆర్ అండ్ బి హమ్ ప్రోగ్రాంలో 91.55 కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధికి గాను 171 కోట్ల రూపాయల పనులు జరిగాయనీ అన్నారు. ప్రతిపక్షాలు కేవలం అభివృద్ధిని ఓర్చుకోలేక అనవసరపు మాటలు మాట్లాడుతున్నారని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఏ ఎలక్షన్స్ వచ్చిన ఎగరడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీ రాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోల్లెడ్ల పాపిరెడ్డి తోట నాగరాజుఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్ ఏఎంసి డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్ పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ రాజుగారి రఘు మహమ్మద్ యాసిన్ జాలిగాపు దుర్గయ్య రావుల వెంకటరెడ్డి మాచర్ల రవి బొడ్డు ప్రేమ్ రాజ్ మంద ఆరోగ్యం పాష జక్కుల సారయ్య రవీందర్ మల్లేష్ యువ నాయకులు ల్యాగ సందీప్ విన్ను ప్రశాంత్ మహిళా నాయకులు అంకం రాజకుమారి అనురాధ ఠాకూర్ మొట్ట యామిని తదితరులు పాల్గొన్నారు.

## మహా రుద్ర యాగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

*పరకాల అక్టోబర్ 26 (ప్రభాత వార్త )*

కార్తీక మాస మహా రుద్ర యాగ మహోత్సవ ఏర్పాట్లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరిశీలించారు. ఆదివారం పరకాల పట్టణంలోని పశువుల సంత మైదానంలో నవంబర్ 3న నిర్వహించనున్న కార్తిక మాస మహా రుద్ర యాగ ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షి ంచారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారాలు అందజేస్తానని అన్నారు. అన్ని



శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పరకాల పట్టణానికి చెందిన శ్రీ భవాని కుంకుమేశ్వరాలయానికి చెందిన భూమిపై గత కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న ఆక్రమణ యత్నాలకు తాజాగా ముగింపు పలికిందని అన్నారు. భూమి సర్వే నంబర్ 991 లోని 4.11 ఎకరాల భూమి దేవస్థానానికి చెందినదని ప్రభుత్వం అధికారం గా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంతూరిపై మమకారంవైకుంఠ రథం, బాడీ ఫ్రీజర్ వితరణ

పరకాల అక్టోబర్ 26 (ప్రభాత వార్త ) మనిషి భోగభాగ్య వైభోవాలతో విలాసవంతమైన జీవితాన్ని గడిపినా.. కటిక దరిద్రంలో పూరి గుడిసెలో జీవించినా.. చివరకు అందరి గమ్యం ఒకటే. ధనికుడైనా, పేదవాడైనా అందరికీ ఆరు అడుగుల స్థలంలో పూడ్చి పెట్టాల్సిందే.. లేదంటే దహనం చేయాల్సిందే. జీవి విడిచిన మనషికి తరతమ భేదం లేకుండా, గౌరప్రదంగా వీడ్కోలు పలకాన్నదే ఖబాల్య మిత్రుల' లక్ష్యం. 'ఆఖరి మజిలీ'లో వారికి కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కారాలు నిర్వహించి, గౌరవప్రదంగా సాగనంపాలనే ఉద్దేశంతో శాయంపేట మండలం గట్ల కానిపర్తి గ్రామపంచాయతీ కార్యదర్శికి తమ వంతు సాయాన్ని అందించారు. శాయంపేట మండలంలోని గట్ల కానిపర్తి గ్రామంలో బాల్యమిత్రులు వైకుంఠ రథం, మైక్ సెట్, బాడీ ఫ్రీజర్ ను ఆదివారం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కు అందజేశారుతోట సుదర్శన్, బండారి రాజేశ్వరి ముప్పిడి కృష్ణార్జున రెడ్డి, మార్త బిక్షపతి ,అనంతుల సారంగపాణి, బుద్దె సదానందం, మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, గుర్రం అశోక్, బత్తిని సత్యనారాయణ, బొమ్మకంటి పోశాలు, రాజకొమురయ్య, కుసుమ మల్లయ్య ,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బొమ్మకంట ముత్యాలు, నాగరాజు, సముద్రాల లింగమూర్తి బొమ్మకంటి రాజేందర్, శ్రీకాంత్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## అరుదైన కిడ్నీ సమస్యతో బాధపడుతున్న గర్భిణిని కాపాడిన మెడికవర్ హాస్పిటల్ బృందం

*ప్రభాతవార్త సుబేదారి :*

అరుదైన కిడ్నీ సమస్యతో తీవ్రమైన పరిస్థితిలో ఉన్న ఎనిమిదో నెల గర్భిణిని వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం సమన్వయంతో విజయవంతంగా కాపాడారు. 24 ఏళ్ల గర్భిణి ఒక్కసారిగా తీవ్రమైన కుడి ప్రక్క నొప్పితో పాటు రెండు రోజులుగా మూత్రంలో రక్తం రావడం వంటి లక్షణాలతో ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రాథమిక పరీక్షల అనంతరం డాక్టర్ అమిత అలుగోజు కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ నేతృత్వంలోని ప్రసూతి గైనకాలజీ వైద్య బృందం రోగిని సమగ్రంగా పరిశీలించింది. అత్యవసరంగా చేసిన అల్ట్రాసౌండ్ మరియు ఎంఆర్ఐ స్కాన్‌లలో రోగికి రైట్ రీనల్ వీన్ థ్రాంబోసిస్, భారీ కిడ్నీ మాస్ మరియు తీవ్రమైన రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. తక్షణమే రోగిని ఆసుపత్రిలో చేర్చి రక్తహీనతను సరిచేయడానికి చికిత్స ప్రారంభించారు. ఈ వ్యాధి గర్భిణుల్లో ప్రాణాపాయ పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉన్నందున, చాలా సందర్భాల్లో ముందస్తు ప్రసవం లేదా కిడ్నీ తొలగింపు (నెఫ్రెక్టమీ) అవసరమవుతుంది. మెడికవర్ హాస్పిటల్ నిపుణుల బృందం ఇంటెన్సివిస్ట్, ఫిజిషియన్, యూరాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్ లతో కూడిన బహుళ వైద్య విభాగాల సమన్వయంతో రోగిని కన్జర్వేటివ్ మెడికల్ మేనేజ్‌మెంట్ ద్వారా అధునాతన ఐసీయూ సదుపాయంలో చికిత్స చేసింది. నిరంతర పర్యవేక్షణ మరియు సమగ్ర చికిత్స ఫలితంగా రోగి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. రెండు వారాల తర్వాత ఆమె ఆరోగ్యవంతమైన బిడ్డకు సిజేరియన్ ద్వారా జన్మనిచ్చారు. తల్లి మరియు శిశువు ఇద్దరూ పూర్తిగా కోలుకొని ఎటువంటి శస్త్రచికిత్సా పరమైన సమస్యలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు.

## విరాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ దానం పై అవగాహన ర్యాలీ

*.ప్రభాతవార్త సుబేదారి*

..: అవయవ దానం పై అవగాహన కల్పించేందుకు వీరట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 29వ తేదీ (బుధవారం) ఉదయం 11 గంటలకు అవయవ దానం ర్యాలీ నిర్వహించబడనుంది. ఈ ర్యాలీ వాగ్దేవి డిగ్రీ !! పీజీ కాలేజ్ నుండి ప్రారంభమై పబ్లిక్ గార్డెన్, హన్మకొండ వరకు కొనసాగుతుంది. ఫౌండేషన్ ప్రతినిధులు యష్ వీరగోని మాట్లాడుతూ !!"ప్రతి వ్యక్తి అవయవ దానం చేస్తే, ఎనిమిది మంది జీవితాలు రక్షి ంచవచ్చు. ప్రేమ, ఆశ, జీవితాన్ని పంచుకుందాం. మనం మరొకరికి రెండో అవకాశం ఇవ్వగలం" అని తెలిపారు. ర్యాలీ లో భాగంగా "అవయవం దానం చేసి హీరోగా మిగిలిపో" అనే నినాదంతో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. సంప్రదించండి: విరాట్ ఫౌండేషన్ఫోన్: 91000 11770జీవితాన్ని పంచండి – అవయవాలు దానం చేయండి!దాత అవండి, ప్రాణాలను రక్షి ంచండి

## కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

*ప్రభాతవార్త సుబేదారి :*



హనుమకొండ పెద్దమ్మగడ్డ సమీపంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఎంపీసీ, బైపీసీ విద్యార్థినులకు అందిస్తున్న నీట్, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ కోచింగ్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. అదేవిధంగా కిచెన్ షెడ్ ను పరిశీలించి విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా డిటిడిఓ ప్రేమ కళ, ఆర్సిఓ డీఎస్ వెంకన్న, ప్రిన్సిపల్ పద్మిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రంగు మారిన మంచినీరు

**మంచినీటి సరఫరా పై అధికారుల నిరక్ష్యం**

**ఆందోళన చెందుతున్న ప్రజలు**

**ఫిల్టర్ బెడ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మేయర్**



**వరంగల్ సిటి అక్టోబర్26 ప్రభాతవార్త**

వరంగల్ నగర ప్రజలు తాగే మంచి నీరు గత రెండు రోజులుగా పలు ప్రాంతాలలో సరఫరా అవుతున్న మంచినీరు పసుపు పచ్చటి రంగులో కనిపిస్తుండటంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.దేశాయిపేట్ రోడ్డులో ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ నుంచి సరఫరా అవుతున్న నీరు సరైన విధంగా ఫిల్టర్ కాకపోవడం వల్లనే నీరు పసుపు పచ్చ



రంగు గా మారి సమస్య ఎదురవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ తాగునీటి కోసం ఇదే నీటిపై ఆధారపడే ప్రజలు ప్రమాదంలో పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఏఈ, ఈఈ, డిఈ స్థాయి అధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తమవుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి అధికారులు నిరక్ష ్యం ప్రదర్శిస్తున్నారని నగర ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తక్షణం జోక్యం చేసుకుని ఫిల్టర్ బెడ్ల పరిశీలన చేయించి,స్వచ్ఛమైన తాగునీటి సరఫరా పునరుద్ధరించాలంటూ ప్రజలు కోరుతున్నారు.

**ఫిల్టర్ బెడ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మేయర్ గుండు సుధారాణి**

దేశాయిపేట్ ఫిల్టర్ బెడ్ ను ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు.గత రెండు రోజులు గా పసుపు పచ్చ రంగు నీరు వస్తున్న విషయం పై ఆరా తీశారు.అనంతరం నాణ్యతను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇక నుండి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి అని ఆదేశించారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా దిక్సూచి

**- హెల్త్‌కార్డు విద్యార్థి ఆరోగ్యానికి భరోసా**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విద్యార్థులకు ఉన్నతమైన చదువుతోపాటు మెరుగైన ఆరోగ్యం.... దానిని నిరంతరం పరిరక్షించడం కుడా అవసరమే అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ధ్యేయంగా సూచించారు. ఎందుకంటే ఒక విద్యార్థి ఆరోగ్యంగా ఉన్నప్పుడే





తన చదువు మీద దృష్టి పెట్టగలుగుతాడని ఆలోచన అని, ప్రభుత్వ విద్యాసంస్థలను నమ్మి తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించినందుకు వారిని బాగాచూసుకోవాలని కృతనిశ్చయంతో ఈఆశయం నుంచి పుట్టుకొచ్చిందే హెల్త్‌కార్డు అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం రూపొందించిన దిక్సూచి కార్యక్రమంలో భాగంగా ఆదివారంజిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హెల్త్‌కార్డును అందచేశారు. ఇందులో భాగంగా స్పెషల్‌డ్రైవ్ ద్వారా పాఠశాలలోని విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్‌లో విద్యార్థుల కెరీర్‌కి అవసరమయ్యేలా విద్యా, జ్ఞాన నైపుణ్యాలు, వ్యక్తిగత అభివృద్ధి నైపుణ్యాలు, పౌర, నైతిక నైపుణ్యాలు, సామాజిక, కెరీర్,వృత్తి నైపుణ్యాలు, శారీరక, ఆరోగ్య నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆవిష్కరణలు, సాంకేతిక, ఆధునిక నైపుణ్యాలు, విద్యార్థులకు అవసరమయ్యే వివిధ ప్రాధాన్యత అంశాల్లో ప్రతీరోజు ఒక్కో అంశంపైన అరగంటసేపు ఈ దిక్సూచి పీరియడ్‌లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

**– శారీరక ఆరోగ్య నైపుణ్యాలు..:**

శారీరక ఆరోగ్యనైపుణ్యాలు అనే అంశంలో భాగంగానే జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హెల్త్‌కార్డును అందించారు. ఇందులో భాగంగా స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తూ హైట్, వెయిట్, బీఎంఐ, బ్లడ్‌గ్రూప్, హెచ్‌బీ పర్సంటేజ్, పల్స్ రేట్, బ్లడ్‌ప్రెషర్, హార్ట్‌డిసీజ్, స్కిన్, ఈఎన్‌టీ, న్యూరోలాజికల్, భర్త్ డిఫెక్ట్స్, డిఫైసెనీస్, డిసీజ్, డెవలప్మెంటల్, డిలేస్ గురించి తెలుసుకుని హెల్త్‌కార్డులో నమోదు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బాలికలకు సంబంధించి క్రోనిక్ ప్రాబ్లమ్స్, ట్రీట్మెంట్ స్టేటస్, ఇతర ఆరోగ్య సమస్యలను కూడా తెలుసుకుంటున్నారని, హెల్త్‌కార్డు ఇచ్చి పరీక్షలుచేసి అందులో నమోదు చేయడమే కాకుండా నెలనెలా చెకప్‌లు, ఇతర హాస్పటల్‌కు రెఫర్‌చేయడం, ట్రీట్మెంట్ ఇచ్చేందుకు జిల్లా వైద్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. కాగా, జిల్లాలో మొత్తం 39రెసిడెన్షియల్ పాఠశాలల్లో 14,993మంది విద్యార్థులకు దిక్సూచీలో భాగంగా హెల్త్‌కార్డును అందించగా స్పెషల్‌డ్రైవ్ ద్వారా ఇప్పటివరకు 4898మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పూర్తయ్యిందన్నారు. ఈ స్పెషల్‌డ్రైవ్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ మెడికల్ అధికారులను విద్యార్థుల ఆరోగ్యం ఎలాఉంది అని తదితర వివరాలను అడిగి తెలుసుకుంటున్నారన్నారు.

**– మా ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకునే మంచి అవకాశం..:**

**భార్గవ్‌సాయి (9వ తరగతి (ఎ), పెంబర్తి మహాత్మాజ్యోతిరావుపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి)**

హెల్త్‌కార్డులు ఇచ్చినప్పుడు చాలా కొత్తగా అనిపించింది. అన్ని పరీక్షలు చేయడం వల్ల మా ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకునే మంచి అవకాశం వచ్చింది. ఈవిషయమై మా తల్లిదండ్రులకు తెలియచేశాం. చాలా సంతోషపడ్డారు.

**–హెల్త్‌కార్డు విద్యార్థుల ఆరోగ్యానికి ఒక భరోసాగా మారనుంది..: చంద్ర మోహన్ (ప్రధానోపాధ్యాయులు)**

హెల్త్‌కార్డు విద్యార్థుల ఆరోగ్యానికి ఒక భరోసాగా మారనుది. పాఠశాల అంటే విద్యార్థుల చదువు, పరీక్షలు ఇంతవరకే పరిమితంగా ఉండేది. కానీ కలెక్టర్ ఆలోచనలతో విద్యార్థుల ఆరోగ్యంకూడా చాలా ముఖ్యమని మాకు కూడా అర్థమైంది.

కార్పొరేట్‌స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో నేటి ఆధునికతకు అనుగుణంగా ఉన్నతమైన విద్య, మంచి పోషకాలు గల ఆహారాన్ని ప్రభుత్వం సమకూరుస్తుండడంతో " నో అడ్మీషన్స్" అనే బోర్డులు పెట్టిన ప్రభుత్వ పాఠశాలలు కూడా లేకపోలేదు. అదేవిధంగా చదువేకాకుండా బిడ్డల ఆరోగ్యంకూడా మాదే బాధ్యత అని హెల్త్‌కార్డును అందించిన కలెక్టర్ సరికొత్త ఆలోచనతో ముమ్ముందు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మీషన్‌కోసం ఎంతపోటీ ఉంటుందో ఇక చెప్పనవసరంలేదు.





# వరంగల్ వార్త

## నగర అభివృద్ధికి 50 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**వరంగల్ సిటీ అక్టోబర్ 26 ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా 50 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆదివారం తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ మహా నగరాభివృద్ధికి ఇట్టి నిధులు రావడానికి ప్రత్యేక చొరవ చూపిన జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకు చెందిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ( సీతక్క) తో పాటు జిల్లాకు చెందిన శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు ,రేవూరి ప్రకాష్ రెడ్డి ,కడియం శ్రీహరి ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మేయర్ తెలిపారు.

## బాలమిత్ర అవార్డులకు ఆహ్వానం

**భీమదేవరపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంరాష్ట్రస్థాయి బాలమిత్రుల అవార్డులకు దరఖాస్తుకు కోరడమైనది. ఆదివారం రోజున ప్రభాతవార్తతో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 సంవత్సరాల వయసుగల ప్రతిభ కనబరచినబాల బాలికలకు రాష్ట్రస్థాయి బాలమిత్రుల అవార్డులు ప్రధాన చేస్తున్నట్టు బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14న ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు వివిధ రంగాలైన దేశభక్తి పాటలు భరతనాట్యం గిటార్ కీబోర్డ్ ప్లేయింగ్ ఫ్రూట్ పర్వతారోహణ యోగా చిత్రలేఖనం కార్టూన్స్ కవిత్వం జానపద నృత్యం జానపద పాటలు మిమిక్రీ మ్యాజిక్ సైకిలింగ్ , అథ్లెటిక్స్, స్పోర్ట్స్ క్రీడా రంగాలలో తోపాటు జాతీయ సమైక్యత శిబిరం కరాటే కూచిపూడి కోలాటం తబలా బతుకమ్మ, 33 రంగాలలో ప్రతిభ కనబరిచిన మెరిట్ సర్టిఫికెట్ల ఆధారంగా అవార్డులు ఇవ్వనున్నట్టు దరఖాస్తుకు చివరి తేదీ నవంబర్ 5న సాయంత్రం ఐదు గంటలకు స్వీకరించబడునని దరఖాస్తు తో పాటు బయోడేటా సుభాష్ చంద్రబోస్ బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఇంటి నంబర్ 292, కూరెళ్ల గ్రామం మండలం కోహెడ సిద్దిపేట జిల్లా అడ్రస్ కు దరఖాస్తులు పంపగలరని కోరారు.

## మృత కుటుంబాలను పరామర్శించిన చల్లా

**సంగెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

సంగెం మండల పరిధిలోని గుంటూరుపల్లి, గవిచర్ల, తిమ్మాపురం, గ్రామాల్లో మృతిచెందిన గార్లపాటి హరిప్రసాద్‌రావు, కుడికాల రమేష్, కోడూరి ఎల్లమ్మ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యేచల్లా ధర్మారెడ్డి పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి తమ ప్రగాడ సంతాపాన్ని పాటించారు. ఈ సందర్భంగా మృత కుటుంబాలతో మాట్లాడి వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఎలాంటి అధైర్యం చెందవద్దని ఎల్లప్పుడు మీకు నేను అండగా ఉంటానని ఆయన వారికి హామి ఇచ్చారు. అనంతరం తిమ్మాపురం గ్రామంలో అనారోగ్యంతో బాదపడుతున్న గ్రామ మాజీ సర్పంచ్ మాజీనేని రామిరెడ్డి, అడ్డగట్ల విజయ్‌కుమార్‌లను చల్లా ధర్మారెడ్డి పరామర్శించి వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారికి తగిన ఆరోగ్య సౌకర్యాలను కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, సంగెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూటి సారంగపాణి, మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కక్కెర్ల సదానందం, మాజీ వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య, సంగెం సొసైటి చైర్మన్ వేల్పుల కుమారస్వామి తదదితరులు ఆయా గ్రామాల కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

## కాంగ్రెస్ గత మేనిఫెస్టోలో పెట్టిన హామీలు నెరవేర్చాలి

**జనగామ టౌన్, అక్టోబరు 26 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం గత మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చాలని యూనియన్‌రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సమ్మక్క డిమాండ్‌చేశారు. ఆదివారం సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు విజేందర్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో సీఐటీయు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సమ్మక్కపాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.2లక్షలు ఇచ్చి ప్రీ ప్రైమరీ స్కూల్, పీఎం




శ్రీవిద్యను అంగన్వాడీ కేంద్రాలలోనే కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. అనంతరం సీఐటీయుజిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడుతూ అంగన్వాడీలపై పనిభారం పెరిగిపోతుందని, దీనిని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, అంగన్వాడీలకు కొత్తమొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ వరకు ఏదో ఒకటి చేయించాలని, ఖాళీగా ఉన్న టీచర్ల ఆయాల పోస్టులు వెంటనే భర్తీచేయాలని, మెనూచార్జీలు పెంచి డబుల్ సిలిండర్ ఇవ్వాలన్నారు. రికార్డులు ప్రభుత్వం సప్లయ్‌చేసి ఐదేళ్లలోపు పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌కు పంపించకుండా అంగన్వాడీ సెంటర్‌లో ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడీకేంద్రాలలో పక్కాభవనాలు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, బీరువాలు లేక రికార్డులు భద్రపర్చుకోవడానికి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని, కేంద్రాలలో బల్లలు, కుర్చీలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతంకోసం సీఐటీయు నిరంతరం కృషిచేస్తుందన్నారు. అదేవిధంగా ఉధ్యోగ భద్రత లేక అంగన్వాడీ కేంద్రాలలో అధికారుల వేధింపులు ప్రజాప్రతినిధుల వేధింపులు గ్రామస్థాయి రాజకీయ నాయకుల వేధింపులు



రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహాసభలో సిఐటియు జిల్లా నాయకులు జోగు ప్రకాష్, యూనియన్ నాయకులు అంజుం, సంతోష, రామ తార, మంగ, పద్మ, శ్రీలత, ఉపేంద్ర, సరిత, అమరావతి, నిర్మల, వినోద, డి పద్మ, శోభ, స్వర్ణలత, సుమతి, విజయ, టి సంతోష, సిఐటియు నాయకులు కట్టగల వెంకటేష్, ధరావత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీ-ఫార్మసీలో స్పాట్ అడ్మిషన్‌కోసం నోటిఫికేషన్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ కాకతీయ విశ్వవిద్యాలయం హన్మకొండ బి–ఫార్మసీ లో స్పాట్ అడ్మిషన్ కోసం నోటిఫికేషన్‌జారీచేసినట్లు యుసీపీఎస్సీ ప్రిన్సిపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్వీనర్, టీజీఇఏపీసీఇటి(బి)–2025 జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, ఆసక్తిగల అర్హత కలిగిన అభ్యర్థులు అందుబాటులో ఉన్న ఖాళీసీట్ల కోసం అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఫీజుతో యుసీపీఎస్సీ కేయూ క్యాంపస్‌లో స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్‌కు హాజరు కావచ్చునని పేర్కొన్నారు. 9సీట్లు ఖాళీలు ఉన్నాయని, ట్యూషన్ ఫీజు రూ.45వేలు, స్పాట్ ఫీజు అర్హత కలిగిన అభ్యర్థులకు రూ.1300, అర్హత లేని అభ్యర్థులకు రూ.2100నోట్: స్పాట్ అడ్మిషన్ల ద్వారా అడ్మిషన్ పొందిన అభ్యర్థులు ఎటువంటి ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులు కారు అని, ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు యుసీపీఎస్సీ కాకతీయ విశ్వవిద్యాలయం వేదికగా పేర్కొన్నారు.

## అసంఘటిత కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేయాలి

**బచ్చన్నపేట, అక్టోబరు 26 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు.. సంఘటిత, అసంఘటిత కార్మికులకు గొడ్డలి పెట్టు అని సీఐటీయూ రాష్ట్ర యాటల సోమన్న అన్నారు. మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్‌లో ఎర్ర మమత, ఎర్ర కనకయ్యల అధ్యక్షతన సీఐటీయూ 7వ మహాసభలు ఆదివారం నిర్వహించారు. ఈ మహాసభకు సోమన్న ముఖ్యతిథిగా హాజరై




మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలుచేస్తూ సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే కార్మికుల పనిగంటలను పెంచారని తెలిపారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి రానున్న రోజుల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని పునరుద్ఘాటించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రూ.26 వేలు కనీస వేతనాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రానున్న పోరాటాల్లో అన్ని రంగాల కార్మికులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో లో రైతుసంఘం కార్యదర్శి బెల్లకొండ వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర ఆనందం ప్రసంగించారు. అనంతరం మండల కన్వీనర్‌గా అన్నబోయిన రాజు, కమిటీ సభ్యులుగా ఎర్ర కనుకయ్య, నిలిగొండ కొమురయ్య, మానేపల్లి భిక్షపతి, బుర్రి సుధాకర్, ఎర్ర మమత, కొలుగూరి రాజమణి, గంధమల్ల స్వామి, లక్ష్మణ్, బవండ్లపల్లి పెంటయ్య, గంధమల్ల క్రిష్టయ్య, బైరగొని అంజుం లను నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పీడీఎస్‌యు నాల్గవ రాష్ట్రమహాసభలను విజయవంతం చేయండి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వద్ద పిడిఎస్యు హన్మకొండ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో పీడిఎస్యు నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ రంజిత్ మాట్లాడుతూ పిడిఎస్యు విద్యార్థుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించిందని తన 50 సంవత్సరాల ప్రస్థానంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిందని తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వనపర్తి జిల్లా కేంద్రంలో నాలుగవ రాష్ట్ర మహాసభలను ఈనెల 28, 29, 30వ తేదీలలో నిర్వహించుకుంటుందని ఈ సభలను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అరుణ్ చైతన్య ఆకాష్ ముషఫ్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.




# జనగామ వార్త

## యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### హనుమకొండ ఎస్సై పరశురాం

**అక్టోబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 11:40 గంటల నుండి మధ్యాహ్నం 1:15 గంటల వరకు హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ పద్మాక్షి గుట్ట బ్రాంచ్ లో హనుమకొండ ఎస్సై పరశురాములు మాట్లాడుతు యువత గంజాయి,



డ్రగ్స్, గుట్కా, మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని అన్నారు. చదువు యొక్క ప్రాముఖ్యత, ర్యాగింగ్, రోడ్డు ప్రమాదాలు, డయల్100, షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఆన్ లైన్ బెట్టింగ్స్, డిజిటల్ అరెస్ట్,మరియు సైబర్ క్రైమ్స్ గురించి వివరంగ తెలియపరుస్తు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి ఎస్సై పరశురాం తెలిపారు. పలు అంశాలపై జాగృతి పోలీస్ కళా బృందం వారు పాడిన పాటలు అందరిని ఆలోచింపచేసాయి. కార్యక్రమ అనంతరం మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగ వుంటామని కాలేజీ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ సత్యం, అధ్యాపక బృందం, పోలీస్ కానిస్టేబుల్స్, ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి డబ్ల్యు ఏ ఎస్ ఐ నాగమణి, సభ్యులు, హెచ్ సి ఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పిసి పూల్ సింగ్, హెచ్ జి ఎస్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి, కాలేజ్ స్టూడెంట్స్ మరియు హై స్కూల్ పిల్లలు ఇతరులు మొత్తం 300 మంది పాల్గొన్నారు.

## పోసానిపేట గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**కథలాపూర్, ప్రభాతవార్త :**

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం కథలపూర్ మండలం పోసానిపేట గ్రామంలో గ్రామస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హర్షిత్ వైద్య పరీక్షలు చేపట్టి, అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మాజి సర్పంచ్ గంగారెడ్డి, భాస్కర్, శ్రీనివాస్, సతీష్, గ్రామ సభ్యులు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ, కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరం గ్రామంలో భగవద్గీత ప్రచారం

నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నర్సంపేట మండలం లోని మహేశ్వరం గ్రామంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి కి ప్రత్యేకంగా దీపాలు, వెలిగించడం అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అన్నారు. సోమవారం అనేది ఆత్మ జ్ఞానం కు గుర్తు అని మంగళవారం మోక్షం కు గుర్తు అని తెలుసుకోవడం మంచిదన్నారు. ప్రమిద మనిషి శరీరం మట్టితో సమానం అని మట్టి ప్రమిదలను వాడే వారు. రెండు వత్తులు జీవాత్మ ఆత్మ ల కలయిక కు గుర్తువత్తులు వెలిగించే నిప్పు గురువు ఇచ్చే జ్ఞానాగ్ని కి గుర్తు, నూనె మనిషి



జీవితం కు, జన్మ కు కారణమైన కర్మ ను ఇక్కడ నూనె గా భావించాలి. దీపం వెలుగుట గురువు ఇచ్చిన జ్ఞానాగ్ని ఆరిపోకుండా వెలిగేలా ఉండాలన్నారు. అంటే జీవుడు ఆత్మ తో యోగం అవ్వాలి. అందుకే రెండు వత్తులను పెన వేసి ఉంచుతారు. రెండు వత్తులు కాలిపోవుట ప్రమిద లో నూనె అయిపోయి రెండు వత్తులు కాలి పోయినప్పుడు మట్టి ప్రమిదలను పారవేయాలి. అంటే మనిషి కి కర్మ అయిపోతే చనిపోతాడు. అలాగే యోగ సాధన వలన యోగాగ్నిలో కర్మ కాలిపోతే జీవాత్మ మోక్షం పొందుతుందని, మనిషి తల లో కర్మ అనే నూనె అయిపోతే ఇక జీవుడు ఆ శరీరం విడిచి పెట్టవలసిందే.. విడిచి పెట్టాలి. అపుడు ఆ దేహం లో ఇక జీవం లేదు అని మట్టి ప్రమిద లను మట్టి లో కలిపివేసేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు కృష్ణవేణి, కృష్ణ, సుజాత కాళయుక్తి , ఈశ్వర్,వంశీ, కృష్ణవేణి, రజిత, లలిత, సుష్మ, సుమలత, హేమలత, వీరలక్ష్మి ‌ ్ర, హేమ, రజిత, జయసుధ, ధన్విక, రవి, పాపక్క లు పాల్గొన్నారు.




## విద్యార్థిచే మొక్కలు నాటిన వన ప్రేమికుడు సమ్మయ్య

నెక్కొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల ఆవరణంలో తల్లిదండ్రులు బైరు లావణ్య సుధాకర్ వారి కోరిక మేరకు విద్యార్థి బైరు రిత్విక జన్మదిన సందర్భంగా జీవశాస్త్రం సబ్జెక్టు ఉపాధ్యాయులు రాజేశ్వర్‌ల ఆధ్వర్యంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కొన్ని పండ్ల మొక్కలు కొన్ని పూల మొక్కలు విద్యార్థి రిత్వికతో ఆదివారం మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ కాలుష్యం నివారించి మంచి వాతావరణం అందించడం కోసం పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్క విద్యార్థిచే బర్త్డే సందర్భంగా మొక్కలను నాటాలన్నారు. నాటిన మొక్కలన్నీ కాపాడితే అవి మనల్ని రక్షి స్తాయి అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి పట్టుదలతో విద్యను అభ్యసించి విద్యావంతులు కావాలని పేరు ప్రతిష్టలు తేవాలని భగవంతుని వేడుకొని వన ప్రేమికుడు సమ్మయ్య విద్యార్థి రిత్వికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినం సందర్భంగా మొక్క నాటిన రిత్వికను ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన వన ప్రేమికుడు సమ్మయ్యని పాఠశాల ప్రిన్సిపాల్ జి . శ్రీదేవి, ఏటీపీ రజిని, డి డబ్ల్యు రజిత, బోధన, బోధన నేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. రిత్విక తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**జిల్లా అధ్యక్షులు మ్నాకాల యాదగిరి**

చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త



అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి అన్నారు. మండల స్థాయి సమీక్ష సమావేశం ఇన్చార్జి నర్మెట యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు మాడరపు మాణిక్యం అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి, మండల స్థాయి , జిల్లా స్థాయి స్థాయి వరకు ప్రతి ఒక్క యువజన సంఘం సభ్యులు తప్పనిసరిగా సంఘ ప్రాథమిక సభ్యత్వం కలిగియండి, ఆయా స్థాయిలలో ఉన్నత పదవులు పొందుటకు అర్హులని, సన్ఘ పటిష్టంగా ఉండాలంటే సభ్యులకు సభ్యత్వం అన్నది కీలకమని, యువజన సంఘంలో సభ్యులుగా గుర్తింపబడాలంటే సభ్యత్వాన్ని ప్రాథమికంగా తీసుకోవడం జరుగుతుందని, సభ్యత్వం పొందకుండా సంఘ నిర్మాణం సాధ్యం కాదని, సంఘ భవిష్యత్తు ప్రణాళిక బద్దంగా ఉంటుందని, ్నసఘ సభ్యత్వం లేకుంటే సభ్యులకు బాధ్యత లేకుండా పోతుందన్నారు, అనంతరం సంఘ నిర్మాణం భవిష్యత్తు ప్రణాళిక కొరకు కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీ సభ్యులుగా నర్మెట్ట యాదగిరి, సాధు నర్సింగరావు, రూపిక శ్రవణ్, కన్నం సందీప్, మంచాల హరీష్‌లను ఎన్నుకున్నారు టి సాయిబాబు, సౌరపు సాంబరాజు, జల్లె బాలకృష్ణ, బాకీ సాయికుమార్, ఆరకాల కృష్ణ,జే రాజు, ఎస్ రాజు, కే శాంసన్, బాలస్వామి, తదితరులు పాల్గోన్నారు.

## దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయండి

దుగ్గొండి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



హైదరాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఎంఎస్పీ జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా ఇన్చార్జి దళితరత్న కళ్ళే పెల్లి. ప్రణయ్ దీప్ మాదిగ అన్నారు. ఆదివారం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్1న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ప్రజాస్వామ్యం పై దాడిగానేభావిస్తూ దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ హైదరాబాదులో జరిగే మహార్యాలీకి తమిళనాడు. కర్ణాటక. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు చీఫ్ బీఆర్ గవాయిపై దాడి చేసిన వారిమీద తక్షణమే చట్టపరమైన చర్య తీసుకోవాలని, ఇది కేవలం చీఫ్ జస్టిస్ పై దాడి మాత్రమే కాదని, దేశ న్యాయవ్యవస్థ మీద, ప్రధానంగా రాజ్యాంగంపై దాడిగా చూడాలని, దాడిని నిరసిస్తూ మండల కేంద్రాల ముందు మూడు డిమాండ్స్‌తో మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించేలా వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలన్నారు. అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీలతో న్యాయవిచారణ చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పి ఉద్యమ ప్రతినిధులు బురుగు రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ పులి బన్నీ అఖిల్, కొలగాని స్వామి మాదిగ, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

బుగ్గారం ప్రభాతవార్త 26

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో వివాహాలతో పాటు పలువురి ప్రాపర్మర్శించారు మండలంలోని మద్దునూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ముంజల.కొమురెల్లి గౌడ్ కుమారుని రిసిప్సన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం బుగ్గారం కేంద్రంలో తూరి చర్ల శంకర్ శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మల బోనాలలో పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం అక్టోబర్ 26 ప్రభాత వార్త:

తెలంగాణ నాలుగవ తరగతి పశుసంవర్ధక శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు బిక్కు, సహాయ ఎన్నికల అధికారిక మోహన్ వ్యవహరించారు. ఈ కమిటీలు అధ్యక్షులుగా ఇమ్రాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా మురళి మోహన్, కోశాధికారిగా గిరి ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీల మొత్తం 15 మందిని ఎన్నుకున్నారు.



# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఒంటరి రాజు ఒంటరి అశోకు కుటుంబాలను ఆ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. వారి తండ్రి అయిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ఒంటరి కొమురయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి



నివాళులర్పించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్,తూటి రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్, నాయకులు బోనగిరి సారయ్య, బాధవత్ పెద్ద వీరు, లావుడ్యా వెంకన్న, ఈర్ల శ్రీను, ఇస్లావత్ స్వామి నాయక్, ఇస్లావత్ వీరు, ఒంటరి బాబు, షేక్ కయాజ్, తేజవత్ శివ, బాధవత్ కిషోర్, కరెడ్ల శివ, బాధవత్ సురేష్, తేజవత్ రాజు, పడిదం రాకేష్, గొడిశాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## ఘనంగా ధన్వంతరి దేవి జయంతి వేడుకలు

చిట్యాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన శ్రీ ధన్వంతరి దేవి జయంతి వేడుకలను నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు మేడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమిళ్ళ శ్రీనివాస్ హాజరై శ్రీ ధన్వంతరి దేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ధూప దీప నైవేద్యాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, కోశాధికారి తంగళ్ళపల్లి జ్ఞానేందర్, స్పోక్ పర్సన్ మురహరి సదానందం, ఉపాధ్యక్షులు చిన్న సంపత్, విజయగిరి నరేష్, గౌరవ సలహాదారు జంపాల తిరుపతి, టౌన్ అధ్యక్షుడు తూముల సంజీవ్, నాయకులు రాజు, సూత్రపు భాస్కర్, తూముల నరసింహా రావు, మేడిపల్లి రమేష్, మాదాసు నాగరాజు, తూముల కుమార్, స్వామి, దేవేందర్, మేడిపల్లి కనకయ్య, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం పంపిణీ

భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



ఆత్మీయత సేవా సొసైటి ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక శాంతినగర్ లోని బానోతు వీధిలో నివాసం ఉంటున్న షఫీ మెహెబుబి దంపతుల 11 సంవత్సరముల కుమారుడు మొయినుద్దీన్ గత కొంతకాలం గా శ్వాసకోస వ్యాధితో బాధపడుతున్నాడు. ఇప్పటికే ఈ పేద తల్లిదండ్రులు వారి కుమారుడిని వైద్యానికి చాలా ఖర్చుపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఆత్మీయత సేవా సొసైటి సభ్యులు ఈ బాబు వైద్య ఖర్చులకు గాను 5000/ సహాయం చేయడం జరిగినది. ఇంకా ఎవరైనా దాతలు బాబుకి సహాయం చేయాలనుకుంటే వారి తండ్రికి ఫోన్ పే నెంబర్ 7032263631 ద్వారా సహాయం అందించగలరు. లేదా మా సొసైటి నెంబర్ 6300917229 చేసిన వారికి మేము అందించగలము. ఈ కార్యక్రమములో ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యాన మహేందర్, ప్రధాన కార్యదర్శి మాటూరి క్రాంతికుమార్, ఉపాధ్యక్షులు పఠాన్ షాకీర్, కార్యవర్గ సభ్యులు రూప్ సింగ్ పాల్గొనడం జరిగినది.

## నేడు సీసీఐ పత్తి కొనుగోళ్ల ప్రారంభం

### మార్కెట్ చైర్ పర్సన్ శ్రీదేవి

చిట్యాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ అగ్రోస్ కాటన్ మిల్ నందు సీసీఐ పత్తి కొనుగోలు సోమవారం ప్రారంభించడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ తెలిపారు. ఉదయం 9:30 గంటలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమానికి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతు సోదరులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కోరారు.

## పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గా రజినీకాంత్

చిట్యాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కోకన్వీనర్ గా కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల రజినీకాంత్ ను నియమించారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర సంఘం కన్వీనర్ పుచ్చకాయల కృష్ణారెడ్డి ఓ లేఖలో పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రజినీకాంత్ రైతు సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర కోకన్వీనర్ గా నియమించినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. తన సేవలను గుర్తించి, రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర నాయకులకు రజినీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఏవై ఎస్ నాయకుడు కిరణ్ ఎంపిక

చిట్యాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల సీనియర్ నాయకుడు గురుకుంట్ల కిరణ్ అంబేద్కర్ నేషనల్ అవార్డు కు ఎంపికైనట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. చిట్యాల మండల అంబేద్కర్ యువజన సంఘంలో గత 15 సంవత్సరాలుగా చురుకుగా పనిచేస్తూ, బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను విస్తృత పరిచినట్లు చెప్పారు. అలాగే అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తూ, మహనీయుల కార్యక్రమాలను నిర్వహించినట్లు వివరించారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా మృతుల కుటుంబాలను పరామర్శించి, సహాయ సహకారాలు అందించారని చెప్పారు. దళితులపై, దళిత మహిళలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ వారికి అండగా కిరణ్ నిలబడ్డారని చెప్పారు. అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారని, అతని సేవలను గుర్తించి, అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన గురుకుంట్ల కిరణ్ కు నవంబర్ 5న సిటీ కల్చరల్ సెంటర్ ఆడిటోరియం ఆర్టిసి క్రాస్ రోడ్ ముషీరాబాద్ వివేక నగర్ కవాడిగూడ హైదరాబాద్ లో ఈ అవార్డు అందించడం జరుగుతుందని తెలిపారు. తన సేవలను గుర్తించి, అవార్డు కు ఎంపిక చేసిన డాక్టర్ ఆకుల రమేష్ కు కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సితార గ్రాండ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని సితార గ్రాండ్ హోటల్ లో ఆదివారం బిర్యానిలో చెడిపోయిన బిర్యాని అమ్ముతూ జనాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని రేణుకుంట్ల మహేష్ మాదిగ తెలియజేసారు. ఆదివారం భాధితులు పుల్ల మహేష్ మొగుళ్లపల్లి హాస్టల్ లో ఉంటున్న వారి అబ్బాయి కోసం బిర్యానీ తీసుకువెళ్లగా ఓపెన్ చేసి వాళ్ళ బాబుకి తినిపించగా వెంటనే ఆ అబ్బాయి పూర్తిగా వామిటింగ్ చేసుకున్నాడని తెలిపారు. తీరా పూర్తిగా ఓపెన్ చేయగా బిర్యానీ మొత్తం పాడై పోయి జిగటగా చెడు వాసన వస్తూ ఉందని తెలిపారు. వెంటనే ఆ పార్సెల్ ని భూపాలపల్లి హోటల్ కి తీసుకురాగ యాజమాన్యం నిరక్ష్యం గా సమాధానం చెప్తూ ఏం చేసుకుంటావో చేసుకో అని పుల్ల మహేష్, వారి భార్య పైన దౌర్జన్యం చేసారు. తీసుకువచ్చిన పార్సెల్ కూడా గుంజుకుని దాన్ని బయట పడేసి అన్యాయం గా ప్రవర్తించారు. వెంటనే ఇలాంటి కల్తీ ఆహారం సరఫరా చేస్తున్న సితార గ్రాండ్ హోటల్ పై వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులు, కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేసారు.. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ టీఎస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మాదిగ,, అడ్వకేట్ మంత్రి రాకేష్ మరియు భాధితులు పాల్గొన్నారు.






## తాత్కాలిక కోర్టు సముదాయానికి నూతన భవనం

భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తాత్కాలిక కోర్టు సముదాయానికి నూతన భవనం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రావణ్ రావు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏడు కోర్టులు మంజూరు కాగా పలు ప్రదేశాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి అన్నారు. బార్ అసోసియేషన్ విద్యుత్ మేరకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ, సింగరేణి సి అండ్ ఎండి బలరాం, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి సహకారంతో సింగరేణి సంబంధించిన కమ్యూనిటీ వాళ్లను తాత్కాలికంగా కేటాయించడం జరిగిందన్నారు. త్వరలో ఆర్టి కమ్యూనిటీ హాల్లో కోర్టు కొనసాగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ నాయకులు సంఘం రవీందర్, మంగళపల్లి రాజ్ కుమార్ , భూక్య రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## నేడు పెండెం కట్టయ్య వర్ధంతి

నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త



నేడు పెండెం కట్టయ్య వర్ధంతి వేడుకలను నిర్వహించనున్నట్లు నర్సంపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ తెలిపారు. ఆదివారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం కట్టయ్య 28వ వర్ధంతి వేడుకలను పట్టణంలోని బస్టాండు ఎదురుగా గల కట్టయ్య విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి వర్ధంతి వేడుకను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ముత్తారం ఎఈగా బాధ్యతలు స్వీకరించిన దుర్శెట్టి రాజేందర్

ముత్తారం, ప్రభాతవార్త:



విద్యుత్ శాఖ ముత్తారం ఎఈగా దుర్శెట్టి రాజేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నిర్మల్ జిల్లా నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎఈ దుర్శెట్టి రాజేందర్‌ను మంథని ఎడి కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఎఈ రాజేందర్ మాట్లాడుతూ ముత్తారం మండలంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా విద్యుత్ శాఖ ఉద్యోగులకు సహకరించాలని అన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు దోహదం

### ముత్తారం ఎస్ఐ ఎన్.రవి కుమార్

ముత్తారం, ప్రభాతవార్త:

నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు దోహదపడుతాయని ముత్తారం ఎస్ఐ ఎన్.రవి కుమార్ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో మిర్చి వ్యాపారులు మారం శ్రీను, దేవేందర్ రెడ్డి, స్థానికులు గాదం శ్రీనివాస్, రాజుల సహకారంతో 3 సిసి కెమెరాలను ఆదివారం అమర్చారు. ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ సిసి కెమెరాలను పరిశీలించి అనంతరం మాట్లాడారు. సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా ఏదైనా నేరం జరిగితే నిందితులను గుర్తించేందుకు వీలుగా ఉంటుందని, తద్వారా నేరాలను నియంత్రించవచ్చన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో ఆదివాసిల కవాతు

**-కవాతులో టెన్షన్ వాతావరణం**

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్26,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో తుడుందెబ్బ, ఇతర కుల సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ఆదివాసీల కవాతుతో ఆదివారం జిల్లాలో టెన్షన్ వాతావరణం నెలకొంది. జిల్లాకేంద్రంలోని ఆర్తిగార్డెన్ నుండి బస్టాండ్ వరకు కవాతు నిర్వహించగా పోలీసులు అడ్డకున్నారని ఆదివాసి నాయకులు ఆరోపించారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మైపతి అరుణ్‌కుమార్‌ను ముందస్తుగా అరెస్ట్ చేయడంతో ఆదివాసి నాయకులు భగ్గుమన్నారు. గత నెలలో లంబాడి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి



పోలీసులు ఎలాంటి అడ్డంకులు కల్పించకుండా సహకరించిన అధికారులు నేడు ఆదివాసిల నిరుద్యోగ కవాతును అడ్డుకోవడం పట్ల పలువురు ఆదివాసి నాయకులు మండిపడుతున్నారు. ఆదివాసిల ర్యాలీని అడ్డుకోవడంతో పోలీసులకు, ఆదివాసి నాయకులు మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఆదివాసి నాయకుల అరెస్టలను ఈ సందర్భంగా వారు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో లంబాడీలను ఏజెన్సీ చట్టాల నుండి, రిజర్వేషన్ నుండి తొలగించాలని, వలసవాదులు తెలంగాణలోకి వచ్చి అనైతికకంగా తమ రిజర్వేషన్లను పొందుతున్నారని, ఆదివాసి హక్కులను రక్షించుకునేందుకు అందరం కలసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఆదివాసిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## మృత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

బయ్యారం,అక్టోబర్26,ప్రభాతవార్త:



మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోత్ కోటి అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేష్ కోటి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు మురళీకృష్ణ, మాధవి, హరీష్, బాలయ్య, రవి, కృష్ణ, బాలకృష్ణ, సంపత్, తారాసింగ్, విజయ్, విజేందర్, సాయిబాబా ఉన్నారు.

## మండల అధ్యక్షుని కుటుంబానికి ప్రభుత్వ విప్ పరామర్శ

చిన్నగూడూరు,అక్టోబర్26,ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు సతీమణి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఆదివారం డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మారబోయిన వెంకటేశ్వర్లును ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కోటి అంత్యక్రియల్లో పాడే మోసిన మూల మధుకర్‌రెడ్డి

బయ్యారం,అక్టోబర్26,ప్రభాతవార్త:

మండలంలోని రామంద్రాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ కోటి హైద్రాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, బయ్యారం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మూల మధుకర్‌రెడ్డి రామచంద్రాపురం గ్రామానికి చేరుకొని కోటి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోటి అంత్యక్రియల్లో మధుకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాసమల్ల నాగేశ్వర్‌రావులు పాడె మోసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్ధాలుగా గ్రామ, మండలస్థాయి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని, బానోత్ కోటి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తొట్టి కృష్ణ, లింగ తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్26,ప్రభాతవార్త:




విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయిలను చెల్లించి న్యాయం చేయాలని విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు సంకా బద్రినారాయణ, గుగులోతు కిషన్‌నాయక్, సోమ గోవర్ధన్‌లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 18నెలలుగా విశ్రాంత ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు బకాయిలు అందజేయకపోవడంతో కుటుంబ అవసరాలు తీర్చుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆర్థికపరమైన ఒత్తిడితో ఇప్పటి వరకు 27మంది ఉద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా పెండింగ్ బకాయిలను సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు. విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని రామచంద్రునాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, మురళీధరస్వామి, యోగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నిరంజన్‌రెడ్డి, పద్మావతి, ఉమాదేవి, యేసురత్నం, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతునేస్తం పురస్కారం అందుకున్న జినుగు మరియన్న

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన రైతునేస్తం అవార్డుల ప్రధానోత్సవంలో భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రైతునేస్తం ఏడిటర్ యండపల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా మహబూబాబాద్ జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్నకు రైతునేస్తం-2025 పురస్కారాన్ని అందుకున్నారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ పంట మార్పిడి ద్వారా ఉద్యాన పంటల విస్తరణ, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ ముప్పై వేల ఏకరాల్లో ఆయిల్‌ఫామ్ తోటలు, పదివేల ఏకరాల్లో ఉద్యాన పంటలు విస్తరణ చేసినందుకు ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు తెలిపారు.

## జి.పి వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుధాకర్

గార్ల,అక్టోబర్26,ప్రభాతవార్త:



గార్ల మండలకేంద్రంలో గత రెండు రోజుల పాటు జరిగిన ఐదవ రాష్ట్ర మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిఐటియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా పైల్ల గణపతిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పాలడుగు సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌గా చాగంటి వెంకటయ్య, కోశాధికారిగా తునికి మహేష్, రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా పొట్ట యాదమ్మ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో పాలడుగు భాస్కర్, వంగూరి రాములు పరిశీలకులుగా వ్యవహరించారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల సాధన కోసం రానున్న కాలంలో జి.పి కార్మికులను ఏకం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా కృషిచేస్తామన్నారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు

**-మండల వ్యవసాయ అధికారి రాజు**

బయ్యారం,అక్టోబర్26,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పొందేందుకు ఈ నెల 29లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. వ్యవసాయ పనిముట్లలో చేతి పంపులు 144, పవర్ స్ప్రెయర్స్ 26, రోటవెటర్స్ 10, సీడ్‌కామ్ ఫర్టిలైజర్ 2, ట్రాక్టర్ పనిముట్లు 13, బండ్ ఫార్మర్ 1, పవర్ వెడర్ 1, బ్రెష్ కాట్టర్ 2, పవర్ టిల్లర్ 2, స్ట్రా బెలర్ 2 అందుబాటులో ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులు, అందరు మహిళా రైతులకు 50శాతం, మిగిలిన రైతులకు 40శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. ఆసక్తిగల రైతులు అవసరమైన పత్రాలను తీసుకొని మీ పరిధిలో గల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదపించాలని సూచించారు.

## విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వానికి పట్టదా...?

### -- పంజాల రేవంత్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: రాష్ట్రంలో వివిధ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టదా...? అని బిసి ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ సిఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పటికి కళాశాల యాజమాన్యాలకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వడం లేదని అన్నారు. ప్రజా పాలనలో విద్యార్థులకు చదువులకు నిధులు లేవు కానీ, రాష్ట్రంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్వహించిన అందాల పోటీలకు నిధులు ఎలా వచ్చాయో అని ఆయన అన్నారు. నవంబర్ 1 లోపు బకాయిలు పడ్డ ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ ల నిధులను విడుదల చేయాలని, లేదంటే సిఎం ఇంటి ముట్టడి చేస్తాం అని ఆయన అన్నారు. విద్యాశాఖ సిఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్న విద్యార్థుల ఫీజులు ఎందుకు విడుదల చేయడం లేదని అన్నారు. అన్ని శాఖలు లాగానే కమిషన్లు ఇస్తేనే విద్యాశాఖ నుండి పెండింగ్ లో ఉన్న రియంబర్స్ మెంట్ ని విడుదల చేస్తాం అన్నట్టు ప్రభుత్వం విద్యార్థుల చదువుతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బడ్జెట్ విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల కళాశాల యాజమాన్యాలు కాలేజీలకు తరచూ బందు పెడుతున్నారని, దీంతో పేద విద్యార్థులకు చదువులకు నష్టం వాటిల్లుతుందని, క్రమంగా చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను తప్పారని అన్నారు. నవంబర్ 1 తేది వరకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాలను విడుదల చేయకపోతే బిసి ఆజాద్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని, మంత్రులను తిరగనివ్వమని విద్యార్థులతో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అన్నారు.

## దివ్యాంగులు, వయవృద్ధుల కోసం ఉచిత సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: ఈనెల 28 నుండి 30 వరకు జిల్లాలో మహిళలు, పిల్లలు, దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ, అలిమ్కో ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే దివ్యాంగుల, వయోవృద్ధుల సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని హుజూరాబాద్ సిడిపిఓ మరాఠీ సుగుణ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఈ శిబిరాలు జిల్లాలో తేది 28 నుండి 30 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరాలలో అలిమ్కో నుంచి వచ్చిన టెక్నీషియన్ల బృందం ఆధ్వర్యంలో శిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉపకారణాలు నమోదు చేసి త్వరలోనే అందిస్తారని అన్నారు. అవసరమైన దివ్యాంగులు వారి ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, యుడిఐడి కార్డు, రేషన్ కార్డు/ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని అన్నారు. వయో వృద్ధులలైనవో ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను తీసుకురావాలని, గత 5 సంవత్సరాలలో బ్యాటరీ ట్రై సైకిల్ పొందినవారు గాని, ఇతర పరికరాలు గత 3 సంవత్సరాలలో పొందిన వారు అనర్హులని అన్నారు. ఈనెల 29 బుధవారం హుజూరాబాద్ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఈ శిబిరం జరుగునని ఆమె తెలిపారు. సహాయ ఉపకరణాలు కావలసిన దివ్యాంగులు, వయో వృద్ధులు శిబిరంలో హాజరై పేరు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

## కరీంనగర్ జిల్లా స్కేటింగ్ ఎంపిక పోటీలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: స్కేటింగ్ చేయడం వలన లాభాలు చేకూరుతాయని ముఖ్యంగా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతారని కొత్తపల్లి సీఐ కోటేశ్వర్ అన్నారు.కరీంనగర్ జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ కెప్టెన్ బి మ.మధుసూదన్ రెడ్డి,కార్యదర్శి సురభి వేణుగోపాల్ ఇతర ప్రతినిధులతో కలిసి కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి స్కేటింగ్ ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ క్రీడకు చాలా ప్రత్యేకత ఉందన్నారు. స్కేటింగ్ చేయడం వలన ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పరోక్షంగా సమాజానికి సేవ అందించగలుగుతామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం మహమ్మారి భయభ్రాంతులకు గురి చేస్తున్నదని,ప్రతి ఒక్కరూ కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి చేయూతనివ్వాలని,కృషి చేయాలని కోరారు.కరీంనగర్ జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ వారి కార్యక్రమాలు చాలా ప్రశంసనీయమని కొనియాడారు. అండర్ 14, అండర్ 16, అండర్ 18, 21 సంవత్సరాలకు పైగా బాల బాలికలకు పోటీలను నిర్వహించడం జరిగినదని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు క్రీడాకారులు నవంబర్ 1, 2న రంగారెడ్డి స్కేటింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని అంబిటస్ పాఠశాలలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పాఠశాల యజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు..

## ఈ నెల 30న రాగోజిపేటలో ఉచిత మెగా వైద్య శిబిరం

భీమారం, ప్రభాతవార్త: భీమారం మండలంలోని రాగోజీపేట గ్రామంలో ఈ నెల 30న జీన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ



మెగా వైద్య శిబిరానికి డాక్టర్ ప్రశాంత్ కుమార్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ వెంకటేష్ (జనరల్ సర్జన్), డాక్టర్ రాజశేఖర్ (దంత వైద్య నిపుణులు), డాక్టర్ శ్రీకాంత్ (పిల్లల వైద్యులు) హాజరవుతున్నారన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించి, రోగులకు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఉరుమడ్ల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ లహరిక మారుతి గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి సయ్యద్, సోషల్ మీడియా ఇన్చార్జ్ భూరం అరుణ్, కొత్తపెల్లి అజయ్ కుమార్, సుధవేణి నరసయ్య, ఎండి అమీర్, అడ్డగట్ల ప్రేమ్, ఆర్ఎంపి వైద్యులు ఎండి ఇస్మాయిల్, ప్రసాద్, బాలసాని మనోజ్, బందెల భూమయ్య, గాంధరి చిరంజీవి, ప్రసాద్, కాటిపెల్లి భాస్కర్, భూపతి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుల ఆత్మీయుల సమ్మేళనంకు తరలిన శ్రీనివాసులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : సమాజ సేవ కోసమే శ్రీనివాసుల సంస్థ జీవం పోసుకుందని కోరుట్ల శ్రీనివాసుల ఇంచార్జి శ్రీరాముల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివిఆర్ ప్లాజా ఫంక్షన్ హాల్లో జరిగే శ్రీనివాసుల ద్వితీయ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం కు కోరుట్ల నుండి సుమారుగా 200 వరకు శ్రీనివాసులు తరలి వెళ్లారు.శ్రీనివాస సంస్థ చైర్మన్ ఊట్కూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 28 వాట్సాప్ గ్రూపులో 22 వేల 600 మంది శ్రీనివాసుల పేరుతో గ్రూపును క్రియేట్ చేయడం జరిగిందన్నారు. శ్రీనివాసులు అందరూ ఒకే వేదికపై కలిసి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ను నెలకొల్పుతామన్నారు. ఆధ్యాత్మిక తో పాటు సామాజిక సేవారంగంలో ముందుకు నడవడం సమాజంలో ప్రతి ఒక్కరికి సహాయం చేయడం లక్ష్యంగా శ్రీనివాసుల సంస్థ పనిచేస్తుందని చెప్పారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేసేందుకు శ్రీనివాసులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. శ్రీనివాసుల ఆధ్వర్యంలో రక్తదానంతో పాటు అన్నదాన కార్యక్రమాలు విద్యార్థులకు విద్య క్రీడా ప్రోత్సాహకాలు, ఆధ్యాత్మిక ఐక్యత, సమాజ హితం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కోరుట్ల శ్రీనివాసుల బృందం వారు మాట్లాడుతూ శ్రీనివాసులు ఎల్లప్పుడూ రాజకీయ,వ్యాపార,సామాజిక,క్రీడా, దైవత్మిక రంగాలలో ఎల్లప్పుడూ ముందు ఉన్నారని తెలియజేస్తూ..జీవితం ప్రయాణిస్తున్న నావ లాంటిదని అందులో ఎన్ని ఒడి దుడుకులు ఉన్నా మనం చేసే సేవ మాత్రమే భావితరాలకు మార్గదర్శకంగా ఉంటారని తెలిపారు.



# తొర్రూరు వార్త

## అవినీతి లేని సమాజాన్ని నిర్మిద్దాం....

తొర్రూరు అక్టోబర్ 26 ప్రభాతవా: అవినీతి లేని సమాజాన్ని నిర్మిద్దామని మేరా యువ భారత్ వాలంటీర్ బానోత్ వీరన్న నాయక్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ డిగ్రీ కళాశాలలో యువజన వ్యవహారాలు, క్రీడల




మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు ఆదివారం విజిలెన్స్ డే పై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం ఈనెల 31ను పురస్కరించుకొని వారం రోజుల పాటు నిర్వహిస్తున్నామని, దీని ఇతివృత్తం అదేవిధంగా అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలంటే అది కేవలం యువతతోనే సాధ్యమని,విజిలెన్స్ మన ఉమ్మడి బాధ్యత అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీజ్యోతి, రవితేజ విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కు ఎవరికో!

### నేడు లక్కీడ్రా పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపు

### అదృష్టం పరీక్షించుకోనున్న మద్యం వ్యాపారులు

( పరకాల ప్రభాతవార్త ) పరకాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 మద్యం షాపులకు 202527 సంవత్సరానికి నిర్వహించిన టెండర్ల ప్రక్రియ గురువారం ముగిసింది. అధికారుల అంచనాలను తారుమారు చేస్తూ మున్నుపెన్నడూ లేని విధంగా తక్కువ సంఖ్య లో టెండర్లు వచ్చాయి. లిక్కర్ షాపులను నేడు జిల్లా కేంద్రంలోని ఉర్సు గుట్ట నాని గార్డెన్ లో కేటాయించనున్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్,సూపరింటెండెంట్ తో కలిసి 'డ్రా పద్దతి' ద్వారా ఎంపిక చేస్తారు. ఉదయం 11 గంటల నుంచి ఈ ప్రక్రియను ప్రారంభిస్తారు. తమను ఎలాగైనా అదృష్టం వరిస్తుందని వ్యాపారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఏ4 దుకాణాలు కోసం నిర్వహించే ఖిలాట్ల డ్రాఖ్ షెడ్యూల్ విడుదల చేసినట్లు ప్రొబేషనరీ అండ్ ఎక్సైజ్ సీఐ తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు.నాని గార్డెన్స్ వద్దకు ఉదయం 9 గంటల కల్లా చేరుకోవాలని, వచ్చేటప్పుడు మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని, ప్రవేశపాసు,మీ అసలు రశీదు, రుజువు గుర్తింపు కార్డు ను తీసుకురావాలని తెలిపారు. ఖిలాట్ల డ్రాఖ్ ద్వారా ఎంపిక కాబడిన దరఖాస్తుదారులు అదే రోజు లేదా మరుసటిరోజు షాపు ఎక్సైజ్ పన్ను మొదటి వాయిదా ను చెల్లించాలని, షాపు కేటాయింపు నిర్దారణ లేఖను సమర్పించాలని, క్రమశిక్షణతో డ్రా ప్రక్రియకు సహకరించాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 2025-27 కాలపరిమితితో నిర్వహించే మద్యం షాపులు డిసెంబర్ 1వ తేది నుంచి ప్రారంభం అవుతాయని తెలిపారు.




# ఈ దుస్థితిని పట్టించుకునే వారే లేరా!?

## బురదమయంగా బాలుర పాఠశాల ప్రాంగణం

*గూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

ఆ పాఠశాలలో విద్యార్థులు తరగతి గదులకు వెళ్లాలంటే బురదలో కాలు వేసి వెళ్లాల్సిందే. ఈ పరిస్థితి వర్షం పడినపుడు మాత్రమే అనుకుంటే మనం తప్పులో కాలేసినట్టే! తరగతి గదుల ముందే ప్రాంగణంలో నీరు నిలిచి బురదమయంగా మారి ఇటు విద్యార్థులకు అటు ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా తయారైంది. వర్షం కురిసినపుడు వరదనీటితో మాత్రమే కాకుండా ఆ తర్వాత అదే ప్రాంగణంలో ఉన్న పాతబావి బొంద నుండి వచ్చే నీరంతా ప్రాంగణంలో కమ్ముకొని రాకపోకలకు అడ్డంకిగా మారుతున్నది. ఇది గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో నెలకొని ఉన్న దుస్థితి. గత మూడు మాసాలుగా దీని వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాంగణంలో నీటితో నిండుగా ఉంటున్న పాతబావి బొంద ప్రమాదకరంగా తయారైన పరిస్థితిపై 'హైస్కూల్‌లో ప్రమాదకరంగా బావి బొంద' అనే శీర్షికన గత నెల 19న వార్త దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనం సంబంధిత అధికారుల దృష్టికి కూడా వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం దిశగా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీనిని బట్టి పాఠశాలల సమస్యల పరిష్కారం పట్ల అధికారులు ఎంత చిత్తశుద్ధిని ప్రదర్శిస్తున్నారో మనం అర్థం చేసుకోవచ్చు! పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి వడ్డించే స్థలం కూడా బురదనీటి పక్కనే ఉండడం మరో విశేషం. భోజనం కోసం విద్యార్థులు అదే బురదలో క్యూలో నిలబడి ప్లేట్లలో అన్నాలు పట్టుకోవాల్సిన పరిస్థితి ఉంది. పాతబావి బొందలో నీటి నిల్వ వల్ల ప్రాంగణం బురదమయమవడమే కాకుండా దాని పక్కన ఉన్న తరగతి గదులకు కూడా ప్రమాదం పొంచి ఉందని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గదులకు లోపలివక్క ఫ్లోరింగ్ నిమ్ము వస్తున్నదని చెపుతున్నారు. పలుకుబడి గల వ్యక్తులు ఎవరైనా ఆ పాఠశాల వైపు వెళ్లినప్పుడు తమ పాఠశాలలో నెలకొని ఉన్న దుస్థితి గురించి ఉపాధ్యాయులు వారి దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారాన్ని కోరుతున్నారు. వారి సాయం పొంది సమస్య పరిష్కారం దిశగా విఫలయత్నం చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం అన్నది కొంత ఆర్థికభారంతో కూడుకున్నది కావడంతో ఎవరు కూడా ముందుకు రావడం లేదని తెలుస్తున్నది. ప్రాంగణంలో నీరు నిలుస్తున్న పరిస్థితిపై ఉన్నతాధికారులకు గతంలో లేఖల ద్వారా కూడా తెలియపరచినట్లు ఉపాధ్యాయులు చెపుతున్నారు. మరి ఈ సమస్యను తొలిగించే దిశగా అధికారులు ఎందుకు దృష్టి సారించడంలేదో అర్థంకాని పరిస్థితి ఉంది. స్థానిక అధికార పార్టీ నాయకులైనా పాఠశాల ప్రాంగణం దుస్థితి గురించి ఎమ్మెల్యే లేదా ఎంపి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉంటే బాలుర పాఠశాల పక్కనే ఉన్న బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణం పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉండడం గమనార్హం! వర్షం పడినప్పుడల్లా పాఠశాల ప్రధాన గేటు నుండి తరగతి గదుల వరకు వెళ్లే కాలిబాట మొత్తం చిత్తడిగా మారి విద్యార్థినులు, ఉపాధ్యాయులు బురదలోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఇప్పటికైనా ఉన్నతాధికారులుగానీ, ప్రజాప్రతినిధులుగాని ఈ రెండు పాఠశాలల దుస్థితిపై దృష్టి సారించి సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఎలక్ట్రిషన్స్ యూనియన్ అధ్యక్షుడిగా కుందూరు

*గూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

మండల ప్రైవేటు ఎలక్ట్రిషన్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికలను ఆదివారం గూడూరులో నిర్వహించారు. మండలశాఖ అధ్యక్షుడిగా కుందూరు కరుణాకర్‌రెడ్డితో పాటు మిగతా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఉపాధ్యక్షుడిగా గంధపురెడ్డి సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పబ్బోజు యాకాచారి, కోశాధికారిగా బొల్లికొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా నలమాస శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా గడిల యాదగిరి, దాసరి లింగమూర్తి, మేడి సమ్మయ్య, దిడ్డి అశోక్, నూనావత్ వెంకన్నలు ఎన్నికైనట్లు యూనియన్ ప్రతినిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఎలక్ట్రిషన్ల సంక్షేమం కోసం యూనియన్ కృషి చేస్తుందన్నారు. ప్రతి ఎలక్ట్రిషన్‌కు బీమా చేయించడంతో పాటు లేబర్‌కార్డులు ఇప్పించనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిషన్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా యూనియన్ ద్వారా ఆదుకుంటామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.

## సామాజిక కార్యక్రమాలు చేపట్టాలి

*గూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

వాకర్స్ అసోసియేషన్స్ ఆరోగ్యం పట్ల సమాజానికి అవగాహన కలిగిస్తూనే మరోవైపు సామాజిక ప్రయోజిత కార్యక్రమాలు కూడా చేపట్టాలని వాకర్స్ ఇంటర్నేషనల్ వరంగల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కూరాకుల భారతి




సూచించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన నాల్గవ క్యాబినెట్ మీటింగ్‌లో గూడూరుకు చెందిన అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్‌కు వాకర్స్ ఇంటర్నేషనల్‌లో చోటు కల్పిస్తూ సభ్యత్వం అందజేసారు. ఈ సందర్భంగా మీట్‌కు హాజరైన అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముయ్యబోయిన వెంకన్న, ముక్తవరం సత్యనారాయణ, కోశాధికారి బత్తుల శ్రీనివాస్‌లను మిగతా వాకర్స్ అసోసియేషన్స్‌కు క్యాబినెట్ మీటింగ్ వేదికగా పరిచయం చేస్తూ అభినందనలు తెలిపారు. గవర్నర్‌తో పాటు మిగతా అతిథులు కండువాలు కప్పి మెమెంటో అందజేసారు. ఏజెన్సీ ప్రాంతంలో కూడా వాకర్స్ అసోసియేషన్‌లు కొనసాగడం శుభపరిణామమన్నారు. ఈ మీట్‌కు అబ్దుల్‌కలాం వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఈక లక్ష్మయ్య, కమిటీ సభ్యుడు బెజ్జం రమేష్ కూడా హాజరయ్యారు.

## తుడుందెబ్బ నూతన కమిటీ ఎన్నిక

*గంగారం, అక్టోబర్ 26, ప్రభాతవా*





గంగారం మండల ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) నూతన కమిటీని, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం అధ్యక్షత న ఇదివరకే ఉన్న కమిటీని చేర్పులు మార్పులు చేశారు. గంగారం మండల అధ్యక్షుడు గా పెనుక వెంక్కన్న, ప్రధాన కార్యదర్శిగా ఈసం శ్యాం రావు, ఉపాధ్యక్షుడుగా జోగ రాహుల్ ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

*ప్రభాతవార్త కొనరావుపేట:*

గ్రామాల్లో రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కోరారు. మండలంలోని కొనరావుపేట, వెంకట్రావుపేట కొండాపూర్, నిమ్మపల్లి, గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు గ్రామాలలో కంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలన్నారు.

## గడ్డం రమేష్‌కు ఘన సన్మానం


*చొప్పదండి ప్రభాతవార్త:*

చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ గేయ గాయకులు గడ్డం రమేష్ ను ఘనంగా సన్మానించారు ఈ మేరకు దూరదర్శన్ యాదగిరి ఛానల్ లో నిర్వహించిన ఆటపాట ఫేస్ టు కార్యక్రమంలో ఆయన విజేతగా నిలవడంతో ఆయనను ఘనంగా సన్మానించారు ఆయన ఆధ్యాత్మిక రంగానికి పాటల రంగానికి అందిస్తున్న సేవలను గుర్తించి మరిన్ని సేవలను అందించాలని పలువురు కోరారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఉన్న అన్ని భజన మండలి ల ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు ఈ కార్యక్రమంలో భజన మండలి నాయకులు బీకట్ల లచ్చయ్య దండే రవీందర్ శ్రీనివాస్ పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మ్యాకల తిరుపతిని సన్మానించిన చత్రపతి

*చొప్పదండి ప్రభాతవార్త:*

చొప్పదండి కొట్టడానికి చెందిన ప్రముఖ రచయిత కవి తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల తిరుపతిని ఘ నంగా సన్మానించారు ఈ మేరకు ఆయన తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం కావడంతో ఆయన సన్మానించారు ప్రతిభకు పట్టం కట్టారని అన్నారు. గతంలో తెలంగాణ జాగృతిలో తాము కలిసి పనిచేస్తామని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల జాగృతి మాజీ అధ్యక్షులు పిట్టల సత్యం పలువురు పాల్గొన్నారు.



## అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

### వన్నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలం తక్కళ్లపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో నూతనంగా మంజూరైన 5 ఏం, వి, ఏ సామర్థ్య గల అదనపు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరైనందున వాటిని ఈనెల 27 సోమవారం అమర్చుతున్నందున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మల్యాల ఏ ఈ దయానంద్ తెలిపారు, దీని కారణంగా తక్కలపల్లి, మేడమ్ పల్లి, మానాల గ్రామాల పరిధిలో గృహ వినియోగదారులతోపాటు వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఇ ందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు

# జీఎస్టీ మార్పులు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయి

## -మన్‌కి బాత్‌లో ప్రధాని

**నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

జీఎస్టీ మార్పులతో అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయని దేశ ప్రధాని నరేంద్రమోడి మనకి భాత్ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలిపారు. మన్ కి బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో 167వ బూత్ లో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వీక్షి ంచారు. అనంతరం నరేంద్ర మోడీ గారు మాట్లాడుతూ జీఎస్టీ మార్పులు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయి అన్నారు. మన్ కీ బాత్ భారత ప్రధాని నరేంద్ర మోడీ రేడియో ద్వారా ప్రసంగించే వార్షిక ప్రసంగ కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రధాని నేరుగా తన ఆలోచనలు, అభిప్రాయాలు, విశేషాలను ప్రజలతో పంచుకుంటారు. 2014లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రతి నెల ఆఖరి ఆదివారం ప్రసారమవుతుంది. ఇందులో భాగంగా ఆదివారం 127 వ ఎపిసోడ్ ప్రసారం అయింది. ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంస్కృత భాష, జాతీయ గీతం వందేమాతరం, కాఫీ ఉత్పత్తులు, సర్దార్ పటేల్ జయంతి, భారతీయ కుక్కల జాతులు, వృక్షార్పణల ప్రత్యేక కార్యక్రమాలపై వివరణాత్మకంగా మాట్లాడారు. మొదట "సంస్కృతంపై మాట్లాడుతూ.. సంస్కృతం అంటే మత గ్రంథాలు, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఆధ్యాత్మికత, తత్వం, ప్రాచీన విజ్ఞానం గుర్తుకు



వస్తుంది. ఒక కాలంలో సంస్కృతం సంభాషణ భాషగా కూడా ఉపయోగించబడింది. అయితే, నిరక్ష ్యం కారణంగా అది తగ్గిపోయింది. సామాజిక మాధ్యమాలలో యువత సంస్కృతంలో మాట్లాడుతున్న రీల్స్ ద్వారా ఈ భాషకు కొత్త జీవితం వస్తుంది." అని ప్రధాని చెప్పుకొచ్చారు. యూజీసీ దేశంలో 22 ఫేక్ యూనివర్సిటీలు, తెలుగు రాష్ట్రాల్లో ఎన్నంటే అలాగే వందేమాతరం గురించి ప్రధాని మాట్లాడుతూ వందేమాతరం అంటే తల్లి భారతిపై మన ప్రేమ, భక్తి, ఏకతా భావాన్ని ప్రతిబింబిస్తుంది. బాంకిమ్ చంద్ర చటర్జీ 19వ శతాబ్దంలో ఈ పాటను రాశారు. మన దేశానికి చతుర్ధ శతాబ్దాల పరిమాణం ఉన్న 'తల్లి సంతానం' బంధాన్ని ఈ పాటలో ప్రతిబింబింప జేశారు. ఈ ఏడాది నవంబర్ 7 నాటికి వందేమాతరం 150వ సంవత్సరోత్సవం జరుపుకోబడుతుంది." అని గుర్తు చేశారు. అమ్మకిచ్చిన మాటకోసం 150 డిగ్రీలు చేసిన ప్రొఫెసర్.. టార్గెట్ అదేకాఫీ ఉత్పత్తుల గురించి కూడా ప్రధాని మోడీ ప్రత్యేకంగా చెప్పుకొచ్చారు. "కొరాపుట్ కాఫీ ప్రత్యేక రుచితో పాటు స్థానికులకు ఉపాధి కల్పిస్తోంది. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ మాజీ జూలూరి మనీష్ గౌడ్, యువమోర్చా నాయకులు ఎర్ర రాజు ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రాజేందర్, అబ్బర బోయిన రాజు, పట్టణ కార్యదర్శి విక్రమ్, యువ మోర్చా నాయకులు తప్పేట్ల సతీష్, కోరే కోటేష్, దార శ్రీకాంత్, దార అరుణ్‌లు పాల్గొన్నారు.

# భూభారతి పిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

**వరంగల్ సిటీ అక్టోబర్ 26 ప్రభాతవార్త**



భూభారతి పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ సత్య శారద వర్ధన్నపేట, దుగ్గొండి మండలాలకు సంబంధించిన అధికారులకు సూచించారు. ఆదివారం భూభారతి, పీఓటీ రికార్డులను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న అంశాలను నిబంధనల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షి స్తూ.. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. భూసంబంధిత రికార్డుల ప్రామాణికత, డేటా అప్‌డేట్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పారదర్శకత, వేగం కీలకమని పేర్కొన్నారు. పెండింగ్ ఫైళ్లను నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ రాజేశ్వర్, విజయ్ సాగర్, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు శాపంగా మారిన ఉచిత బస్సు

**( పరకాల ప్రభాత వార్త )**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల వృద్ధులు, వికలాంగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బస్సులో ప్రయాణించాలంటే నకరంగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిలో మీటరు నుంచి మొదలుకొని ఎంత దూరం వెళ్లాలన్నా నిలబడే ప్రయాణించాల్సి వస్తుందని వాపోతున్నారు. వయస్సు పైబడి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు నిలబడి ప్రయాణించడంతో పలుమార్లు అస్వస్థతకు గురవుతున్నారు. దూర ప్రయాణాలకు ప్రైవేటు వాహనాల్లో వెళ్తే ఖర్చు ఎక్కువ అవుతుందని ఆర్టీసీ బస్సుల్లో అయితే డబ్బులు మిగలడంతోపాటు సురక్షి తంగా ఉంటుందనే భావనే ఉండేది. కానీ నేడు అందుకు బిన్నంగా పరిస్థితి మారింది. టికెట్టు తీసుకొని నిలబడి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వికలాంగుల పరిస్థితి మరి దయనీయంగా మారింది. కొన్ని సందర్భాల్లో వారికి కేటాయించిన సీట్లలో కూడా కూర్చోకుండా ఎన్నో అవస్థలు పడుతూ నిలబడి వెళ్లాల్సి వస్తోంది. అంతే కాకుండా బస్సులో ప్రయాణికులు స్థాయికి మించి ఎక్కడం వల్ల వికలాంగులు, వృద్ధులు ఆరోగ్యపరంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యమైన పనిమీద వెళ్లాల్సి వస్తే స్టేజీల వద్ద బస్సులు కూడా ఆపడం లేదని అంటున్నారు. ఈ ఉచిత బస్సు పథకం వల్ల మహిళలకు ఏమో కానీ తమను మాత్రం తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు మహిళలు కూడా ఈ విషయంలో ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. కానీ బహిరంగంగా చెప్పలేకపోతున్నారు.




# పద్మశాలి గ్రూప్ 1,2 ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

## ఘనంగా సన్మానించిన పద్మశాలి జర్నలిస్ట్ సంఘం

**హన్మకొండ బ్యూరో. అక్టోబర్ 26. ప్రభాత వార్త.**

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం మరియు తెలంగాణ జర్నలిస్టుల సంఘం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా ప్రజా పరిషత్ హన్మకొండ యందు ఇటీవల వెలువడిన తెలంగాణ గ్రూప్ 1!! 2 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించిన పద్మశాలి యువతి యువకులకు ఆత్మీయ అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి కోడం రవి ప్రకాష్, అధ్యక్షులు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం, వరంగల్ జిల్లా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చిట్ల పార్థసారధి, ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది గ్రూప్ 1, గ్రూప్ 2 పద్మశాలి కుల బాంధవ విజేతలు హాజరైనారు. వారి యొక్క తల్లిదండ్రులు కూడా హాజరైనారు. ముఖ్యఅతిథిగా హాజరైన చిట్ల పార్థసారధి మాట్లాడుతూ గ్రూప్స్ సాధించడం ఒక కలని లక్షలాదిమంది కలలను తీవ్రమైన పోటీలో ఒత్తిడిని ఎదుర్కొని విజయం సాధించినందుకు గ్రూప్ 1, 2 విజేతలను అభినందించారు. భవిష్యత్తులో ఉద్యోగ జీవితంలో వారు అనుసరించాల్సిన విధానాన్ని వివిధ సూచనలతో సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రూప్ 1 లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిన తౌటమ్ రోహిత్, డిప్యూటీ కలెక్టర్, కుడికాల భవ్య డిప్యూటీ కలెక్టర్, మంద అపూర్వ డిప్యూటీ కలెక్టర్, మార్తా సూర్యతేజ డిఎస్పి, సుద్దాల రోహిత్ రాజ్ సిటిఓ, గడ్డం నాగవైష్ణవి ఆడిట్ ఆఫీసర్, వలుసా శ్రేయాంత్ ఎంపీడీవో, చిలువేరు వరుణ్



కుమార్ ఎంపీడీవో, గ్రూప్ 2 విజేతలైన ఎర్రం భార్గవ్ డిప్యూటీ తాసిల్దార్, తౌటం అరుణ్ కుమార్ ఏఎస్ఓ, చెన్న ప్రణీత్ కుమార్ ఏ ఎస్ ఓ, గోక రాజశేఖర్ ఏ సి టి ఓ, భోగా సతీష్ ఏడి హ్యాండ్లూమ్స్, దేవసాని వెంకటేష్ జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్, దీకొండ అనూష ఏడి హ్యాండ్లూమ్స్, దిద్ది ప్రశాంత్ తిళీజూవీ, దిడ్డి క్రాంతి ఈనాటి కార్యక్రమంలో సన్మానం స్వీకరించారు. వీరంతా తమ అనుభవాలను కష్టనష్టాలను సభ ముందు ఉంచారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ గ్రూప్ 1 మరియు 2 అచీవర్సులలో కడుపేదరికం నుండి వచ్చిన వారు. వివిధ ఉద్యోగాలు సైతం పొంది గ్రూప్ 1మరియు 2 సాధించడం పద్మశాలి కులానికి, వంశానికి గర్వకారణంగా చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం గత పది సంవత్సరాల నుండి చేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను వివరించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ గ్రూప్ 1!!2 ద్వారా ఉద్యోగాలు సాధించిన పద్మశాలి యువతి యువకులకు ఎలాంటి అవకతవకలకు, అక్రమాలకు పాల్పడకుండా సేవా భావంతో తమ యొక్క విధులు నిర్వర్తించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో ఇతర పద్మశాలి కుల పెద్దలు గ్రూప్ 1!!2 విజేతల తల్లిదండ్రులు, బంధువులు,



కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలస సుదీర్, పద్మశాలి జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వల్లాల వెంకటరమణ, కోశాధికారి వేముల సదానందం, ఉపాధ్యక్షులు గడ్డం కేశవమూర్తి పద్మశాలి ఉద్యోగుల సంఘం నాయకులు పిట్ట ఉమాదేవి, కుసుమ సత్యనారాయణ, కూచన రాజు, కొండబత్తుల రాజమోళి, చిందం లింగమూర్తి, కొండ శ్రీనివాస్, మాచర్ల శివప్రసాద్, గుర్రపు రాజమోళి, బూర తిరుపతయ్య, దేవులపల్లి సాయిరాజ్, నల్ల మాధవి, ఆడెపు నాగరాజు, కందగట్ల ప్రసాద్, బింగి సురేష్, గొట్టిముక్కల సదానందం, సిరిపురం శేఖర్, కుడికాల సత్యనారాయణ, సాదుల విజయ్, మాచర్ల శివప్రసాద్ ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పద్మశాలి ప్రముఖులు వివిధ వర్గాల నాయకులు సుమారు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు పద్మశాలి ఉద్యోగుల సంఘం పద్మశాలి జర్నలిస్టుల సంఘం పలువురు అభినందనలు తెలియజేశారు. సన్మానం పొందిన గ్రూప్ 1!! 2 విజేతలు సమావేశ నిర్వహకులను ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి ఉద్యోగుల సంఘం పక్షాన పద్మశాలి పేద విద్యార్థులు అయిన గాదాసు కార్తీక్ రూ. 20000/ లు మరియు గోవిందుల పూజిత కు రూ 10000/లు వారి చదువుకు ఆర్థిక సహాయం అందించారు.